

మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 83 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 20-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతాం



- ఢిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా'' సదస్సు
- హాజరైన ఏపీ మంత్రి నారా లోకేష్
- పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- విశాఖను ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళిక
- డేటా సెంటర్ల చుట్టూ పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్ నిర్మాణం
- అమెరికా-భారత్ అణుశక్తి సహకారంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందన్న లోకేష్

భవిష్యత్ అణు ఇంధన (న్యూక్లియర్ ఎనర్జీ) ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన ప్రపంచ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల - మిగతా 2 లో

## పవన్ కల్యాణ్ పై నిహారిక ఆసక్తికర వ్యాఖ్యలు



- పిఠాపురం ప్రజలను సొంత కుటుంబంలా చూసుకుంటారన్న నిహారిక
- ఎలక్ట్రిషియన్ విద్యుదాఘాతంతో చనిపోతే స్పందించారని వెల్లడి
- 325 మందికి సేఫ్టీ కిట్ అందజేసినట్లు వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మెగా డాటర్ కొణిదెల నిహారిక - మిగతా 2 లో

# ఇరిగేషన్ క్యాలెండర్‌లోకి మరో 11 ప్రాజెక్టులు

- సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- ఇరిగేషన్ క్యాలెండర్‌కు కొత్తగా 11 ప్రాజెక్టులను చేర్చిన ప్రభుత్వం
- మొత్తం 36 ప్రాజెక్టుల పనులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి చేయాలని ఆదేశం
- వెలిగొండ, హంద్రీ-నీవా పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- ఖరీఫ్ సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీరివ్వాలని సూచన



2లో

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్‌కు అదనంగా మరో 11 ప్రాజెక్టులను

## రేవంత్ రెడ్డి బీజేపీలో చేరొచ్చు

ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు



- పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారితో రేవంత్‌ను పోల్చిన ఎంపీ
- మోదీ పిలుపు వెనుక ఆంతర్యం ఇదేనని వ్యాఖ్య
- కాంగ్రెస్ సీనియర్లను కాదని రేవంత్‌కు సీఎం పదవి ఇచ్చారని విమర్శ
- రేవంత్ ఎప్పుడు ఎటు వెళ్తారో తెలియదని వ్యాఖ్యానించిన అరవింద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరే అవకాశం ఉందేమోనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రధాని మోదీ 'రేవంత్ గారూ.. నాతో కలవండి' అని చేసిన వ్యాఖ్యల వెనుక - మిగతా 2 లో

## పాలమూరు ప్రాజెక్టుపై రేవంత్ ఫోకస్

"ఏ అడ్డంకి వచ్చినా పూర్తి చేసి తీరుతాం"



ఉమ్మడి మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లా ప్రజల దశాబ్దాల సాగునీటి కల త్వరలోనే సాకారం కాబోతోంది. జిల్లాను కరువు రహిత ప్రాంతంగా మార్చేందుకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం (మే 19) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలతో తన అధికారిక నివాసంలో ఒక కీలకమైన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం, కృష్ణా నది జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటాను సాధించడంపై ఈ భేటీలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశం ముగిసిన అనంతరం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ పాలమూరు ప్రజలకు ఒక అద్భుతమైన శుభవార్తను అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని, అన్ని అడ్డంకులను అధిగమించి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని (గ్రా=హా×) వంద శాతం పూర్తి చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన - మిగతా 2 లో

# రేవంత్ సర్కార్ కొత్త ఆలోచన

# యాదాద్రిలో తెలంగాణ కేబినెట్ భేటీ

- తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది.
- రేవంత్ సర్కార్ కొత్త ఆలోచన..
- తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణ
- ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా, కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించింది.



2లో

రేవంత్ సర్కార్ కొత్త ఆలోచన.. యాదాద్రిలో తెలంగాణ కేబినెట్ భేటీ తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ కేబినెట్ సమావేశాన్ని 21వ తేదీ నుంచి 23వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 21వ తేదీన సరస్వతి అంత్య పుష్కరాలు ఉన్న నేపథ్యంలో 21నుంచి 23కు మార్చింది.

## 'పనికిరాని ఎన్జీవోల నివేదికలు చూసి ప్రశ్నిస్తారా?'

నార్వే జర్నలిస్ట్‌పై భారత అధికారి ఫైర్

- భారత్‌లో మానవ హక్కులపై ప్రశ్నించిన జర్నలిస్ట్
- అజ్ఞానపు ఎన్జీవోల నివేదికలను నమ్మొద్దన్న సిబి జార్జ్
- భారత్‌లో మీడియా స్వేచ్ఛను ప్రస్తావించిన అధికారి



ప్రాథమిక హక్కులు, చట్టపరమైన రక్షణలపై స్పష్టీకరణ ఓటు ద్వారా ప్రభుత్వాన్ని మార్చడమే మానవ హక్కులకు నిదర్శనమని వ్యాఖ్య నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ స్థానిక మహిళా జర్నలిస్ట్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రధాని - మిగతా 2 లో

## ట్రంప్, నెతన్యాహులను చంపితే రూ.559 కోట్ల బహుమతి

ఇరాన్ పార్లమెంట్‌లో సంచలన బిల్లు!

- సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారం
- అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్‌నూ టార్గెట్ చేసిన ఇరాన్
- కాల్పుల విరమణ ఒప్పందానికి విఘాతం కలిగే అవకాశం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హత్య చేసిన వారికి 58 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.559 కోట్లు) భారీ బహుమతిని ప్రకటించేందుకు ఇరాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అక్కడి పార్లమెంట్‌లో ఒక వివాదాస్పద బిల్లుపై - మిగతా 2 లో

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది

మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్



- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
- అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటారని విమర్శ

దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత - మిగతా 2 లో

# భారత సైన్యానికి అమెరికా అండ

- 428 మిలియన్ డాలర్ల సైనిక ప్యాకేజీకి ఆమోదం
- భారత్‌కు 428.2 మిలియన్ డాలర్ల సైనిక సహాయ ప్యాకేజీకి అమెరికా ఆమోదం
- అపాచీ హెలికాప్టర్లు, పీ777 హోవిట్జర్ల నిర్వహణకు ఒప్పందం
- ఇండో-పసిఫిక్‌లో భారత్‌ను కీలక రక్షణ భాగస్వామిగా పేర్కొన్న అమెరికా
- రెండు దేశాల మధ్య బలపడుతున్న రక్షణ, వ్యూహాత్మక సంబంధాలు



2లో

భారత్-అమెరికా రక్షణ సంబంధాలు మరింత బలపడ్డాయి. భారత సైనిక సామర్థ్యాన్ని పెంచే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అపాచీ హెలికాప్టర్లు, పీ777 హోవిట్జర్ల

## మమతా బెనర్జీకి షాక్

ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్



- ఫాల్తా అసెంబ్లీ రీ-పోలింగ్‌కు మరో రెండ్రోజులు
- టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి విరమణ
- భవిష్యత్తులో కూడా ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటన
- మమత మేనల్లుడు అభిషేక్‌కు జహంగీర్ సన్నిహితుడు

పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీపోలింగ్‌కు కేవలం రెండు రోజుల - మిగతా 2 లో

# రేవంత్ రెడ్డి బీజేపీలో చేరొచ్చు

మొదటిపేజీ తరువాయి - ఆంతర్యం ఇదే కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారిలాగే రేవంత్ కూడా పార్టీ మారొచ్చని ఆయన ఆసక్తికర విశ్లేషణ చేశారు. సోమవారం నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ మాట్లాడారు. "ప్రధాని మోదీ, రేవంత్‌ల మధ్య ఏదైనా సంబంధం ఉందేమో నాకు తెలియదు. నేను బీజేపీలో ఒక సామాన్య కార్యకర్తను మాత్రమే" అని ఆయన అన్నారు. టీడీపీ నుంచి వచ్చిన రేవంత్‌కు సీఎం పదవి ఇచ్చి, కాంగ్రెస్ అధిష్ఠానం సొంత పార్టీ సీనియర్లను మోసం చేసిందని అరవింద్ ఆరోపించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు లాంటి వారికి సీఎం పదవి ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రేవంత్ ఎప్పుడు ఎటువైపు వెళ్తారో తెలియని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇప్పటికైనా ఆలోచన చేయాలని ఆయన సూచించారు. 2039 వరకు రాహుల్ గాంధీ ప్రధాని కాలేరని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అరవింద్ ప్రస్తావించారు. దీన్ని బట్టి చూస్తే, మరో పదేళ్ల పాటు నరేంద్ర మోదీయే ప్రధానిగా ఉంటారని రేవంత్ చెప్పకనే చెప్పారని విశ్లేషించారు.

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది

మొదటిపేజీ తరువాయి - నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయం కరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.c

# మమతా బెనర్జీకి షాక్

మొదటిపేజీ తరువాయి - ముందు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీకి అత్యంత సన్నిహితుడైన జహంగీర్ ఖాన్ మంగళవారం సంచలన ప్రకటన చేశారు. తాను ఈ ఉపఎన్నికలో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ మేనల్లుడు ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఈ ఫాల్తా నియోజకవర్గ ప్రచారంలో టీఎంసీ అగ్రనేతలు ఎవరూ పెద్దగా పాల్గొనకపోవడం అప్పట్లోనే పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో జహంగీర్ ఎందుకు తప్పుకొన్నారనేది ఆసక్తికరంగా మారింది. కారణాలను మాత్రం ఆయన అధికారికంగా వెల్లడించలేదు. బెంగాల్‌లోని 293 స్థానాల అసెంబ్లీ ఫలితాలు మే 4నే విడుదలయ్యాయి. అయితే ఫాల్తా నియోజకవర్గంలో మాత్రం పోలింగ్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బటన్ ఉన్నచోట స్టికర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ జరిపి రీపోలింగ్‌కు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలింగ్‌కు రెండ్రోజుల ముందు టీఎంసీ అభ్యర్థి చేతులెత్తేయడం బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## 'పనికిరాని ఎన్జీవోల నివేదికలు చూసి ప్రశ్నిస్తారా?'

మొదటిపేజీ తరువాయి - మోదీ నార్వే పర్యటన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. భారతదేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు, పత్రికా స్వేచ్ఛపై సదరు విలేకరి పదే పదే ప్రశ్నించారు. "మేము మిమ్మల్ని ఎందుకు నమ్మాలి? మీ దేశంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను ఆపుతామని ప్రమాణం చేయగలరా?" అంటూ ఆమె తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రశ్నలపై సిబి జార్జ్ తీవ్రంగా స్పందిస్తూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థల పరిమాణాన్ని, గొప్పతనాన్ని వివరించారు. "భారతదేశం ఎంత పెద్దదో, ఇక్కడి మీడియా రంగం ఎంత విస్తృతమైనదో చాలామందికి అవగాహన లేదు. కేవలం ఢిల్లీలోనే ఇంగ్లిష్, హిందీ ఇతర భాషల్లో కనీసం 200కి పైగా టీవీ ఛానళ్లు ఉన్నాయి. ప్రతిరోజూ సాయంత్రం ఎన్నో బ్రేకింగ్ న్యూస్‌లు వస్తుంటాయి. అంతర్జాతీయంగా కొందరు.. ఏవో కొన్ని పనికిరాని, అజ్ఞానపు ఎన్జీవోలు ప్రచురించే ఒకట్రెండు తప్పుడు నివేదికలను చదివి, ఇక్కడికి వచ్చి ప్రశ్నలు అడుగుతున్నారు" అంటూ మండిపడ్డారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ ప్రాథమిక హక్కులను ఇస్తోందని, ఏవైనా ఉల్లంఘనలు జరిగితే కోర్టులను ఆశ్రయించే చట్టపరమైన రక్షణలు ఉన్నాయని జార్జ్ స్పష్టం చేశారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన మొదటి రోజు నుంచే భారతదేశం మహిళలకు ఓటు హక్కు కల్పించిందని, ప్రపంచంలోని ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలు దశాబ్దాల తర్వాత కానీ మహిళలకు ఆ హక్కు ఇవ్వలేదని గుర్తుచేశారు. మానవ హక్కులకు అత్యుత్తమ ఉదాహరణ ఓటు వేసి ప్రభుత్వాన్ని మార్చే హక్కు అని, అది భారతదేశంలో నిరంతరం జరుగుతూనే ఉందని, దానికి తాము గర్వపడుతున్నామని ఆయన దీటుగా సమాధానం ఇచ్చారు. ఈ వాదనల మధ్య సదరు జర్నలిస్ట్ ఓ దశలో మీడియా సమావేశం నుంచి బయటకు వెళ్లి మళ్లీ కాసేపటికి తిరిగి రావడం గమనార్హం.

## ట్రంప్, నెతన్యాహులను చంపితే రూ.559 కోట్ల బహుమతి

మొదటిపేజీ తరువాయి - త్వరలోనే ఓటింగ్ జరగనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ ఇబ్రహీం అజీజీ ఈ బిల్లుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించినట్లు పేర్కొన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ దాడికి ప్రతీకారంగానే ఇరాన్ ఈ సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ఖమేనీ మరణానికి కారణమైన ట్రంప్, నెతన్యాహులతో పాటు అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్‌లను కూడా టార్గెట్ చేయాలని ఇరాన్ పార్లమెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా వీరిని చంపితే ఈ భారీ మొత్తాన్ని బహుమతిగా ఇస్తామని బిల్లులో పొందుపరిచారని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌కు చెందిన కొన్ని సంస్థలు, 'హండాలా' అనే సైబర్ హ్యాకింగ్ గ్రూపులు కూడా ట్రంప్, నెతన్యాహులపై విడివిడిగా 50 మిలియన్ డాలర్ల రివార్డులను ప్రకటించాయి. ఇప్పుడు ఏకంగా ఇరాన్ పార్లమెంటే చట్టబద్ధంగా ఈ నగదు బహుమతి బిల్లును తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే ఇరుపక్షాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి ఈ పరిణామం విఘాతం కల్పించే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారత సైన్యానికి అమెరికా అండ

మొదటిపేజీ తరువాయి - నిర్వహణ, మద్దతు కోసం సుమారు 428.2 మిలియన్ డాలర్ల విలువైన రెండు సైనిక ఒప్పందాలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మే 18న అమెరికా కాంగ్రెస్‌కు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ ఒప్పందాల్లో మొదటిది వీ777ఌ2 అల్ట్రా-లైట్ హోవిట్జర్ల దీర్ఘకాలిక నిర్వహణకు సంబంధించింది. దీని విలువ 230 మిలియన్ డాలర్లు. ఈ ప్యాకేజీలో విడిభాగాలు, మరమ్మతులు, శిక్షణ, సాంకేతిక సాయం, ఫీల్డ్ సర్వీస్ వంటివి ఉంటాయి. ఈ ఒప్పందానికి బీఏఈ సిస్టమ్స్ ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది. రెండో ఒప్పందం ఌ-64ఙ అపాచీ హెలికాప్టర్ల నిర్వహణకు సంబంధించినది. దీని విలువ 198.2 మిలియన్ డాలర్లు. ఇందులో భాగంగా ఇంజినీరింగ్, సాంకేతిక, లాజిస్టిక్స్ మద్దతు, సిబ్బందికి శిక్షణ వంటి సేవలు అందిస్తారు. బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు ఈ ఒప్పందానికి ప్రధాన కాంట్రాక్టర్లుగా ఉన్నాయి. ఈ ఒప్పందాలు ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాల్లో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించడానికి దోహదపడతాయని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. భారత్ తమకు కీలకమైన రక్షణ భాగస్వామి అని, ఈ ఒప్పందాలతో భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోగలదని తెలిపింది. అయితే, ఈ ఒప్పందాల వల్ల ప్రాంతీయ సైనిక సమతుల్యతలో ఎలాంటి మార్పు ఉండదని, అమెరికా రక్షణ సన్నద్ధతపై కూడా ప్రభావం చూపదని స్పష్టం చేసింది.

## పవన్ కల్యాణ్ పై నిహారిక ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి - ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. పిఠాపురం నియోజకవర్గం ప్రజలను ఆయన తన సొంత కుటుంబంలా చూసుకుంటున్నారని అన్నారు. పిఠాపురం వెళితే తనకు తన సొంతూరుకు వెళ్లినట్లుగా అనిపిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు ఒక ఎలక్ట్రిషియన్ విద్యుదాఘాతంతో చనిపోతే నియోజకవర్గంలోని ఎలక్ట్రిషియన్లందరికీ పవన్ కల్యాణ్ సేఫ్టీ కిట్లు అందజేశారని తెలిపారు. మొత్తం 325 మందికి భద్రతా కిట్లను అందజేసినట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పట్ల సకాలంలో స్పందించడంలో ఆయనకు ఎవరూ సాటిరారని అన్నారు.

# ఇరిగేషన్ క్యాలెండర్‌లోకి మరో 11 ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి - చేర్చి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఇరిగేషన్ క్యాలెండర్‌లోని మొత్తం ప్రాజెక్టుల సంఖ్య 36కు చేరింది. సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో 25 ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్‌ను ప్రకటించిన సీఎం, తాజా సమీక్షలో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ 36 ప్రాజెక్టుల పనులను క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయాలని, భూసేకరణ, నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు.

### పోలవరం, ఇతర ప్రాజెక్టులపై సీఎం ఆదేశాలు

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులను 2027 మార్చి 31 నాటికి, నిర్వాసితుల తరలింపును 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం స్పిల్ వే వద్ద పర్యాటక ఆకర్షణగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని సూచించారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలై నాటికి పూర్తి చేయాలని, హంద్రీ-నీవా కాలువ ద్వారా ఈ ఏడాదే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటిని విడుదల చేయాలని, జలధార-జలహరతి కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలను పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ క్యాలెండర్‌లోని 36 ప్రాజెక్టుల వివరాలు:

1. కాటన్ బ్యారేజ్ గేట్స్ (ఫౌండేషన్) - జూన్ 2026
2. పోలవరం ఎడమ ప్రధాన కాలువ - జూలై 2026
3. గుంటూరు ఛానల్ ఆధునీకరణ (ఫౌండేషన్) - జూలై 2026
4. వెలిగొండ ఫేజ్ - 1 - ఆగస్టు 2026
5. తుంగభద్ర కొత్త గేట్లు - జూన్ / జూలై 2026
6. హంద్రీ నీవా బ్రాంచ్ (ఫౌండేషన్) - ఆగస్టు 2026
7. గాలేరు నగరి (ఫౌండేషన్) - ఆగస్టు 2026
8. నేరడి బ్యారేజ్ (ఫౌండేషన్) - నవంబర్ 2026
9. మద్దువలస ఫేజ్-2 - జనవరి 2027
10. హీర మండలం ఎత్తిపోతల పథకం - ఏప్రిల్ 2027
11. నాగావళి - చంపావతి నదుల లింక్ - జూన్ 2027
12. పోలవరం ప్రాజెక్ట్ - జూన్ 2027
13. బుడమేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ - జూన్ 2027
14. ముక్త్యాల ఎత్తిపోతల పథకం - జూన్ 2027
15. వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హిర మండలం బ్యారేజ్) - జూలై 2027
16. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1 - జూన్ / జూలై 2027
17. హంద్రీ-నీవా ఫేజ్-2 (నీవా బ్రాంచ్ కెనాల్ వరకు) -- అక్టోబర్ 2026
18. తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ - జూలై 2027
19. నీవా బ్రాంచ్ కెనాల్ (మూలపల్లి వరకు) -- జనవరి 2027
20. మూలపల్లి లిఫ్ట్ - డిసెంబర్ 2027
21. మడకశిర బ్రాంచ్ కెనాల్ వైడెనింగ్ - డిసెంబర్ 2027
22. ఝంఝావతి రిజర్వాయర్ - డిసెంబర్ 2027
23. వేదవతి ఎత్తిపోతల పథకం - జూన్ 2028
24. భైరవాని తిప్ప - జూన్ 2028
25. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ - జూన్ 2028
26. జీఎన్ఎస్ఎస్ కెనాల్ (కడప వరకు) -- జూన్ 2028
27. సోమశిల-స్వర్ణముఖి లింక్ -- జూన్ 2028
28. శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ వైడనింగ్ -- డిసెంబర్ 2028
29. తారక రామతీర్థ సాగర్ -- డిసెంబర్ 2027
30. మహేంద్ర తనయ -- జూలై 2027
31. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ -- జూలై 2027
32. గాలేరు-నగరి (కడప, కోడూరు వరకు) -- డిసెంబర్ 2028
33. కోడూరు-బాలాజీ సాగర్ -- డిసెంబర్ 2028
34. గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ -- జూన్ 2028
35. పెన్నా-సర్వేపల్లి -- డిసెంబర్ 2026
36. వరికిపూడిసెల -- డిసెంబర్ 2028

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతాం

మొదటిపేజీ తరువాయి - మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఇది అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్ (ఎన్ఈఐ), యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం (యూఎస్ఐఎస్ పీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన "యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా" సదస్సులో లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### ఆంధ్రప్రదేశ్‌లో సహజసిద్ధ ప్రయోజనాలు

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలైన స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరి తరం రియాక్టర్ సిస్టమ్స్‌కు విస్తృత అవకాశాలున్నాయి. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో నైపుణ్యం, తక్కువ ఖర్చుతో కూడిన ఉత్పత్తి వంటివి కలిసొచ్చే అంశాలు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక మౌలిక వసతులు, పోర్టులు, లాజిస్టిక్స్, వేగవంతమైన అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇది భారతదేశానికి, ఏపీకి ఒక చరిత్రాత్మక అవకాశం" అని వివరించారు.

రాష్ట్రానికి ఉన్న సువిశాల తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్టాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ వంటివి అదనపు ప్రయోజనాలని తెలిపారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని, ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

### ఎనర్జీ సెక్యూరిటీ మాకు అత్యంత కీలకం

ప్రపంచ దేశాలు ఆర్థికవృద్ధి, పారిశ్రామిక వ్యాప్తి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కర్బన ఉద్గారాల తగ్గింపు వంటివి ఏకకాలంలో ఎలా సాధించాలని ఆలోచిస్తున్నాయని లోకేష్ అన్నారు. వాతావరణ మార్పులపై ఇచ్చిన హామీలను పాటిస్తూ, ఏఐ యుగానికి అవసరమైన విద్యుత్‌ను తక్కువ ఖర్చుతో, సురక్షితంగా ఎలా అందించాలన్నది పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ఇంధన భద్రత (ఎనర్జీ సెక్యూరిటీ) మాకు అత్యంత ప్రాధాన్య అంశం. నేడు ఏపీ దేశంలోనే కీలకమైన పారిశ్రామిక, డిజిటల్ కేంద్రంగా మారుతోంది," అని లోకేష్ స్పష్టం చేశారు.

### ఇంధన పరివర్తనపై ఆంధ్రప్రదేశ్ దృష్టి

రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని, ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుతున్నామని లోకేష్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అక్కడ 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు రాబోతున్నాయని వెల్లడించారు.

భవిష్యత్ పరిశ్రమలకు భారీ పరిమాణంలో, 24/7 నిరంతరాయంగా, కాలుష్యరహిత, తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్ అవసరమని, అందుకే ఇంధన ప్రణాళిక ఆర్థిక ప్రణాళికలో కీలకంగా మారిందని వివరించారు. "మా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్, గ్రిడ్ ఆధునీకరణ వంటి రంగాల్లో సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నాం," అని ఆయన ప్రకటించారు.

### భవిష్యత్తులో భారీగా విద్యుత్ అవసరం

భవిష్యత్ పారిశ్రామిక వృద్ధికి కేవలం పునరుత్పాదక శక్తి సరిపోదని తాము వాస్తవికంగా ఆలోచిస్తున్నామని లోకేష్ అన్నారు. ఏఐ కంప్యూటింగ్ విస్తరిస్తున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని, ఒక హైపర్‌స్కేల్ ఏఐ-నేటివ్ డేటా సెంటర్ ఒక మధ్యస్థ పట్టణానికి సమానమైన విద్యుత్‌ను వినియోగిస్తుందని ఉదహరించారు. గ్లోబల్ కంపెనీలు విశాఖలో గిగావాట్ సామర్థ్యంగల ఏఐ-నేటివ్ డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయని, వీటికి భారీ విద్యుత్ అవసరమవుతుందని తెలిపారు.

### డేటాసెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్

తమ దృష్టిలో డేటా సెంటర్ అంటే కేవలం సర్వర్లతో కూడిన భవనాలకు ఆతిథ్యమివ్వడం కాదని, దాని చుట్టూ ఒక పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడమే తమ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. కూలింగ్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాటరీ స్టోరేజ్ వంటి వాటిని స్థానికంగా తయారు చేయడాన్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏఐ టెక్నీషియన్లు, ఎనర్జీ ఇంజనీర్ల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి సంస్థలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

### న్యూక్లియర్ ఎనర్జీ సప్లయ్ చైన్‌లో భాగస్వామ్యం

న్యూక్లియర్ ఎనర్జీని కూడా ఒక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థగా చూడాలని లోకేష్ అభిప్రాయపడ్డారు. కేవలం విద్యుత్ ఉత్పత్తికే పరిమితం కాకుండా, పూర్తి న్యూక్లియర్ వాల్యూ చైన్‌లో భాగస్వామ్యం కావడమే ఏపీకి దీర్ఘకాలిక అవకాశమని అన్నారు. కీలక విడిభాగాలు తయారు చేయడం, అత్యాధునిక ఇంజనీరింగ్ సామర్థ్యాలు నిర్మించడం, ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలు నెలకొల్పడం, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌కు శిక్షణ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని వెల్లడించారు.

### ఎకో సిస్టమ్ నిర్మాణానికి సరైన సమయం

న్యూక్లియర్ ప్రాజెక్టులకు బదులుగా న్యూక్లియర్ పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను నిర్మించడానికి ఇదే సరైన సమయమని లోకేష్ పేర్కొన్నారు. అణుశక్తి విశ్వసనీయ బేస్‌లోడ్ విద్యుత్‌ను అందిస్తుందని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, దీర్ఘకాలంలో పోటీ ధరలకు విద్యుత్‌ను అందిస్తుందని వివరించారు. ఆధునిక న్యూక్లియర్ టెక్నాలజీల వల్ల భద్రతా ప్రమాణాలు కూడా గణనీయంగా మెరుగుపడ్డాయని గుర్తుచేశారు.

### ఇంధన భవిష్యత్ పైనే ఏఐ భవిష్యత్

ఏఐ విప్లవం వల్ల ఇంధనానికి డిమాండ్ పెరిగిందని, దీనివల్ల న్యూక్లియర్ ఎనర్జీ ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని లోకేష్ అన్నారు. "ఏఐ భవిష్యత్తు ఇంధన భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో నమ్మకమైన, స్వచ్ఛమైన బేస్‌లోడ్ విద్యుత్ తప్పనిసరి. ఇది ప్రభుత్వాలు, టెక్నాలజీ ప్రొవైడర్లు, పెట్టుబడిదారుల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలకు అపారమైన అవకాశాలు సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆ భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటోంది," అని ఆయన తెలిపారు.

### యూఎస్-ఇండియా న్యూక్లియర్ అధ్యాయం

భారత్-అమెరికా సహకారం ఇప్పటికే టెక్నాలజీ, రక్షణ, సెమీకండక్టర్లు వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందని, ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో తదుపరి ప్రధాన అధ్యాయం అణుశక్తి రంగమే కాగలదని లోకేష్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఇంధన భాగస్వామ్యంగా కాకుండా, పారిశ్రామిక, తయారీ, ఆవిష్కరణల భాగస్వామ్యంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పటిష్ఠమైన ఇంధన, పారిశ్రామిక పునాదులు నిర్మిస్తున్నామని, దీర్ఘకాలిక దార్శనికత కలిగిన గ్లోబల్ భాగస్వాములతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు.

# పాలమూరు ప్రాజెక్టుపై రేవంత్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి - ఈ మెగా ప్రాజెక్టును నిధుల కొరత లేకుండా శరవేగంగా పూర్తి చేసి, జిల్లాలోని ప్రతి ఎకరాకూ సాగునీరు అందించి తీరుతామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తాము అధికారంలో ఉండగా పాలమూరు ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెప్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మరి అలాంటప్పుడు, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ఆ పదేళ్ల సుదీర్ఘ పాలనలో పాలమూరు ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారో, జిల్లా ప్రజలను ఎందుకు మోసం చేశారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణా నది జలాల పంపిణీకి సంబంధించిన చారిత్రాత్మక తప్పిదాలను ప్రస్తావిస్తూ.. అంతర్జాతీయ చట్టాల ప్రకారం కృష్ణా నదిలో పాలమూరు ప్రాంతానికి దక్కాల్సిన న్యాయమైన నీటి వాటాను పక్కనబెట్టి, ఆ నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోయేలా అప్పటి బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా సహకరించిందని జూపల్లి ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణకు కేవలం 299 టీఎంసీల నీటి కేటాయింపులకు అంగీకరిస్తూ సంతకం చేసింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, నాడు ఆ పార్టీ చేసిన తప్పుల వల్ల కృష్ణా బేసిన్ జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ హక్కుల కోసం అంతర్జాతీయ వేదికలపై గట్టిగా పోరాడుతోందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కృష్ణా నదిలో ఉన్న మొత్తం నీటి లభ్యతలో తెలంగాణకు కచ్చితంగా 62 శాతం (అంటే 512 టీఎంసీల) వాటా కావాలని ట్రిబ్యునల్ ముందు సమర్థవంతంగా వాదనలు వినిపిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జలాల్లో మన హక్కులను సాధించడంతో పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో పాలమూరు ప్రాజెక్టులను రికార్డు కాలంలో పూర్తి చేసి, జిల్లాను త్వరలోనే సస్యశ్యామలం చేయబోతున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అత్యంత ధీమా వ్యక్తం చేశారు.

# రేవంత్ సర్కార్ కొత్త ఆలోచన

# యాదాద్రిలో తెలంగాణ కేబినెట్ భేటీ




మొదటిపేజీ తరువాయి - 23న యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, 23న యాదగిరిగుట్టలో వేద పాఠశాలను సీఎం ప్రారంభించనున్నారు. సీఎం నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### బాసర అంత్య పుష్కరాల ప్రభావం..

రాష్ట్రంలో అత్యంత పవిత్రమైన, చరిత్రాత్మక ఆధ్యాత్మిక వేడుకగా భావించే 'బాసర సరస్వతి అంత్య పుష్కరాలు' ఈ నెల 21వ తేదీన ప్రారంభం కానున్నాయి. గోదావరి నది తీరాన వెలసిన బాసర క్షేత్రంలో జరిగే ఈ అంత్య పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ చరిత్రాత్మక వేడుకకు రాష్ట్ర మంత్రివర్గంలోని మెజార్టీ మంత్రులు హాజరుకానున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, పుష్కరాల పనులను పర్యవేక్షించడం మంత్రులకు విధిగా మారింది. మంత్రులంతా పుష్కరాల పనుల్లో, అధికారిక పర్యటనల్లో నిమగ్నమవ్వడం, బాసరకు వెళ్లనుండటంతో.. అదే రోజు నిర్వహించాలనుకున్న కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేసింది.

### యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయడమే కాకుండా.. ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి)లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయానికే పరిమితం కాకుండా, ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా పాలనను తీసుకెళ్లాలనే ఆలోచనలో భాగంగానే ఈ వ్యూహాన్ని రచించినట్లు సమాచారం. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో కేబినెట్ భేటీ నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని సీఎం భావిస్తున్నారు.

### గతంలో మేడారంలో కేబినెట్ భేటీ..

రాజధాని హైదరాబాద్ వెలుపల కేబినెట్ భేటీలు నిర్వహించడం సీఎం రేవంత్‌రెడ్డికి ఇది కొత్తేమీ కాదు. గతంలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలోనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. అక్కడికక్కడే జాతర ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, నిధుల విడుదలపై కీలక నిర్ణయాలు తీసుకుని రికార్డు సృష్టించారు. ఇప్పుడు అదే తరహా వ్యూహాన్ని యాదగిరిగుట్టలోనూ అమలు చేయాలని చూస్తున్నారు. దీనివల్ల స్థానిక సమస్యలపై తక్షణమే స్పందించే అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు.

### తనదైన శైలిలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు..

తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తోంది. బాసర అంత్య పుష్కరాల కారణంగా ఈ నెల 21న జరగాల్సిన కేబినెట్ వాయిదా పడటం, దానిని ఈ నెల 23న యాదగిరిగుట్టకు మార్చాలని యోచించడం అందులో భాగమేనని తెలుస్తోంది. మేడారంలో సాధించిన విజయవంతమైన అనుభవంతో, ఇప్పుడు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా తెలంగాణ కేబినెట్ ఎలాంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతుందోనని అందరు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ పరిణామం అటు ఆధ్యాత్మిక రంగంతో పాటు ఇటు తెలంగాణ రాజకీయాల్లోనూ పెద్ద ఎత్తున ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

అఖండ భూమి

బుధవారం 20-05-2026

## అల్లూరి 102 వ క్రికెట్ టోర్నమెంట్ విజేత"మంప"

విజేతలకు నగదు, షీల్డ్ అందించిన మాజీ ఎంపీటీసీ" బుద్ధరాజు శివరామరాజు "



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మే 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి మంప, ద్వితీయ బహుమతి చింత వాణిపాలెం విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ శివరామరాజు మాట్లాడుతూ... యువత సేవ భావంతో అల్లూరి స్ఫూర్తితో ఉండాలని ఆయన కోరారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ విజేతకు 15000 తో పాటు షీల్డ్, అలాగే ద్వితీయ బహుమతికి 10,000 తో పాటు షీల్డ్ గ్రామస్తుల ఆధ్వర్యంలో వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పండయ్య, పీసా కమిటీ ఆగూరి సత్తిబాబు, ఇంగువ అనంతలక్ష్మి, రామకృష్ణ, అల్లూరి యూత్ పోతురాజు గాంధీ, కళ్యాణ్, కోసూరి రాంబాబు, లోచల శివ, దాసరి ప్రసాద్, అల్లు ప్రసాద్, పుర్ర రాజేష్, శ్రీను తదితరులు పాల్గొని విజేతలకు అభినందించారు.

## ఎండల తీవ్రతకు ఉపశమనం - శ్రీ బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభించిన కొత్త భైరవకృష్ణ





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 19 (అఖండ భూమి న్యూస్):** భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్న వేళ స్థానిక గుర్రంపాలెం రోడ్, బాలాజీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోశ్రీ బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త భైరవకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత చలివేంద్రం భైరవ కృష్ణ చేతుల మీదుగా ప్రారంభమైంది.

**కార్యక్రమ విశేషాలు:**

– మొదటి రోజు కార్యక్రమం అత్యంత ఘనంగా, క్రమశిక్షణతో ప్రారంభమైంది.
– స్థానిక బాలాజీ కాంప్లెక్స్ గుర్రంపాలెం రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో వందలాది మంది బాటసారులు, కూలీలు, వాహనదారులు ఉచిత మజ్జిగ సేవించి ఉపశమనం పొందారు.
– "బాలాజీ గెలాక్సీ రైస్" బ్రాండ్‌తో సేవా కార్యక్రమాల్లో ముందున్న శ్రీ బాలాజీ గ్రూప్, సమాజం పట్ల తమ బాధ్యతను మరోసారి చాటుకుంది.

**కొత్త భైరవకృష్ణ సందేశం:**

"ఈ ఎండలు సామాన్య ప్రజలకు చాలా కష్టంగా ఉన్నాయి. ఒక్క గ్లాసు మజ్జిగ వారికి ఎంతో ఊరటనిస్తుంది. ఇది మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. ఈ వేసవి కాలం అంతా మా చలివేంద్రం నిరంతరాయంగా సేవలందిస్తుంది. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి నగరంలోని ప్రతి కూడలిలో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని నా విజ్ఞప్తి. మానవసేవే మాధవసేవ."

**ప్రజల స్పందన:**

కార్యక్రమం చాలా పారదర్శకంగా, ఎటువంటి హడావిడి లేకుండా గౌరవప్రదంగా జరిగింది. ఉచిత మజ్జిగ అందుకున్న ప్రజలు సంస్థ సేవా దృక్పథాన్ని, నిర్వాహకుల సహృదయతను కొనియాడారు. ఈ మహత్తర కార్యక్రమం వేసవి తీవ్రత తగ్గే వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పాడేరు జనసేనలో కొత్త నాయకత్వం కోరుతున్న కార్యకర్తలు



**జి.మాడుగుల, మే 19 (అఖండ భూమి న్యూస్):** పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలంటే యువ నాయకత్వానికి అవకాశం కల్పించాలని పార్టీ సీనియర్ కార్యకర్తలు కోరారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఇన్‌చార్జ్‌ల నియామక ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో పాడేరులో కూడా మార్పులు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న పార్టీ ఇన్‌చార్జ్ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించలేకపోతున్నారని, కార్యకర్తలతో సమన్వయం లోపించిందని పేర్కొన్నారు. యువ నాయకుడు జర్ర అంకిత్ కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తే పార్టీ వేగంగా బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన కొత్త నియామకాలపై కూడా కార్యకర్తలు స్పందించారు. కార్యక్రమంలో తాంగుల రమేష్, కొర్రా కమల్, పాంగి సోములు, సుర్ల సుమన్, వెంకటరమణ, భాను ప్రకాష్, పి. గంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడాకుల సచివాలయంలో సిబ్బంది కొరత. ఇబ్బంది పడుతున్న రెండు పంచాయతీల ప్రజలు

వైస్ ఎంపీపీ" అప్పన వెంకటరమణ "



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 19 (అఖండ భూమి న్యూస్):** ఆడాకుల సచివాలయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించకపోవడంతో రెండు పంచాయతీల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ అన్నారు. ఈ మేరకు మంగళవారం అప్పన వెంకటరమణ స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఆడాకుల సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ డిజిటల్ అసిస్టెంట్ మహిళా కానిస్టేబుల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండడంతో ఆడాకుల ఆర్ కొత్తూరు పంచాయతీల ప్రజలు పలు విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సచివాలయంలో ఖాళీగా ఉన్న వివిధ విభాగాల పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలు ఇబ్బందులు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఐదు నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు సచివాలయానికి వచ్చి పనులు పూర్తి కాకపోవడంతో వెన్ను తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము వెంటనే సిబ్బందిని నియమించాలని లేనిపక్షంలో మండల కార్యాలయంలో ధర్నా చేయించేందుకు సిద్ధమవుతామని అప్పన వెంకటరమణ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కుర్చీలాట పుస్తకాన్ని ఆవిష్కరించిన డీఈవో ప్రసాద్ బాబు



**మే 19 (అఖండ భూమి న్యూస్):** అనంతపురంలోని డీఈఓ కార్యాలయంలో విజయ సింహ రచించిన కుర్చీలాట పుస్తకాన్ని మంగళవారం జిల్లా విద్యా శాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. యువత పుస్తక రచనలను అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే కుర్చీలాట అనే పుస్తకం సమాజాన్ని అద్దంలో చూపించే ఒక గొప్ప రూపకం అని అన్నారు. సాధారణ ఆటలో దాగివున్న అసాధారణ సందేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సందనం రవి కుమార్ పాల్గొన్నారు.

# తాళ్లూరు లిఫ్ట్ ఫేజ్-2 పనులకు రూ.52 కోట్లతో శంకుస్థాపన

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం



**కాకినాడ జిల్లా గండేపల్లి మే 19 (అఖండ భూమి న్యూస్):** పుష్కర ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన తాళ్లూరు లిఫ్ట్ ఫేజ్-2 పనులకు రూ.52 కోట్లతో జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

**కార్యక్రమ విశేషాలు:**

– రైతు రథం ర్యాలీ: ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ఇంధన పొదుపును ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు రథం ర్యాలీని అతి తక్కువ వాహనాలతో జగ్గంపేట క్యాంప్ ఆఫీస్ నుండి తాళ్లూరు వరకు నిర్వహించారు.

– ఘన స్వాగతం: ఇరిగేషన్ ఎస్ఈ ఏసుబాబు, ఈఈ రాజేశ్వరరావు, మెగా కంపెనీ ప్రతినిధి సతీష్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

– పూజా కార్యక్రమం: జాయింట్ కలెక్టర్ భరత్ తో కలిసి గంగాదేవికి పూజ చేసి, పైలాన్ ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రసంగ ముఖ్యాంశాలు:

– 31 వేల ఎకరాలకు వరం: ఈ ప్రాజెక్టు పూర్తయితే 31 వేల ఎకరాలకు సాగునీరు అంది శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఇది నా అదృష్టం.

– యువనేత త్యాగం: నారా లోకేష్ చేతుల మీదుగా జరగాల్సిన ఈ కార్యక్రమం ఇంధన పొదుపు దృష్ట్యా ఆయన రద్దు చేసుకోవడంతో నా చేతుల మీదుగా ప్రారంభమైంది.

– 6 ఏళ్ల నిర్లక్ష్యానికి తెర: గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.52 కోట్లు కేటాయించి క్యాబినెట్ ఆమోదం తెలిపారు.

– మెగా సంస్థ సహకారం: మెగా కృష్ణారెడ్డి ముందుకు వచ్చి పనులు ప్రారంభించడం అభినందనీయం.

– రికార్డు సేవ: చంద్రబాబు గారు 4 సార్లు సీఎంగా ఉన్నప్పుడు నేను 4 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి, ఆయన సహకారంతో 4 ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకురావడం దేశంలోనే అరుదు.

– విమర్శలపై స్పందన: దేవుడి కార్యక్రమాలపై, గోశాల గడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కార్యకర్తల సహకారంతో ప్రతి పనినీ విజయవంతంగా చేస్తున్నాం. కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి: గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోంది. పాల్గొన్న ప్రముఖులు: పుష్కర ప్రాజెక్ట కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు,



అడపా భరత్, కన్నబాబు, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ,జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, ఉండవల్లి వీర్రాజు, తోట రవి, దాసరి తమన్న దొర, గెద్దాడ సత్యవేణి, కుంచే రాజా, జాస్తి వసంత్, తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# దళిత నేత మురా సత్తిబాబుపై జరిగిన దాడి - నిందితుడు పాఠంశెట్టి సూర్యచంద్రను తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాలు డిమాండ్



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠంశెట్టి సూర్యచంద్ర దళిత నేత మురా సత్తిబాబుపై చేసిన అమానుష దాడిని, కులం పేరుతో దూషించిన ఘటనను పూర్తిగా ఖండిస్తున్నాం.

**ఘటన వివరాలు:**

లోకేష్ పర్యటన ప్రచారం నిర్వహిస్తున్న మురా సత్తిబాబుపై సూర్యచంద్ర కక్షపూరితంగా దాడి చేశాడు. చెప్పుతో కొట్టి, కులం పేరుతో బహిరంగంగా దూషించడం అగ్రకుల అహంకారానికి పరాకాష్ట. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకం.

**మా ప్రధాన డిమాండ్లు:**

1. తక్షణ అరెస్టు: నిందితుడు పాఠంశెట్టి సూర్యచంద్రను 24 గంటల్లో అరెస్టు చేయాలి.
2. చట్టపరమైన చర్యలు:

– ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) సవరణ చట్టం 2015 – సెక్షన్ 3(1)(టీ), 3(1)(o) కింద కేసు నమోదు చేయాలి. కులం పేరుతో దూషించడం, బహిరంగంగా అవమానించడం నాన్-బెయిలబుల్ నేరం.

**IPC** సెక్షన్ 323, 355, 506 – స్వచ్ఛందంగా గాయపరచడం, అవమానించే ఉద్దేశంతో దాడి, నేరపూరిత బెదిరింపు కింద కేసులు పెట్టాలి.



నిందితుడికి ముందస్తు బెయిల్ రాకుండా చూడాలి. ఈ చట్టం కింద బెయిల్ చాలా కఠినం.

3. బాధితుడికి రక్షణ: మురా సత్తిబాబుకు పోలీసు రక్షణ కల్పించి, చట్ట ప్రకారం నష్టపరిహారం అందేలా చూడాలి.

ఈరోజు జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో మీడియా సమావేశం అనంతరం, దళిత నేతలు జగ్గంపేట మెయిన్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావుకు వినతిపత్రం అందజేశారు.

**హెచ్చరిక:** 48 గంటల్లో నిందితుడిని అరెస్టు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు రోడ్లపైకి వస్తాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే దానికి పోలీసు యంత్రాంగమే బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో దళిత నేతలు ధారా యేసురత్నం, గుడాల రాంబాబు, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, ఈది అశోక్, మోర్తా చిట్టిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటరమణ, చంద్రశేఖర్, రాష్ట్ర డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, శుభకర్, హరీష్, నాగరాజు, వెంకన్న, పాపారావు, స్వామి, నాని బాబు, కృష్ణ, నూకరాజు, ఏసుబాబు, రమేష్, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి లో కిషోరి వికాసం వేసవి శిక్షణా తరగతులు నిర్వహించిన ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ సచివాలయంలో కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో 45 మంది కిశోర బాలికలు మరియు బాలురు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ పూర్ణిమ పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం 2012, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస నుండి మహిళల రక్షణ చట్టం 2005, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, మంచి స్పర్శ చెడు స్పర్శ అంశాలపై వివరించారు. కిశోర బాలబాలికల భద్రత, హక్కులు, చట్టాలపై చైతన్యం కల్పించడమే కిశోరి వికాసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సిడిపిఓ పూర్ణిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ శ్రీనివాస్, సూపర్వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి దుర్గ, మహిళా పోలీసులు ప్రియాంక, అహమద్ ఉన్నిశ, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ భవాని, విఓఎలు కాంతమ్మ, వీర గౌరి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## 'దివ్యాంగత కాదు... దివ్యమైన ప్రతిభ" -- వై పాలెం విద్యార్థుల ప్రతిభకు ఘన సత్కారం





**వై పాలెం, మే 19 (అఖండ భూమి న్యూస్):** బ్లైండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చిన్నయ్య ఆధ్వర్యంలో, జెడ్పి హైస్కూల్ పాలెం పాఠశాలలో రాజ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన కస్తూరి, రమేష్ అనే ఇద్దరు దివ్యాంగ విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి చాఅయిఅవఎబశ్రీబ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైళ్లు అందజేసి, వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభతో ఇతరులకు ఆదర్శంగా నిలిచారని, పట్టుదల ఉంటే దివ్యాంగత కూడా విజయానికి అడ్డంకి కాదని ఆంజనేయులు పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదువుకునే అవకాశం, సహకారం వీరికి అందిస్తానని ఆంజనేయులు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు బ్లైండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చిన్నయ్య మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు సమాజం మరింత ప్రోత్సాహం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలు వారికి మంచి వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. నేను దివ్యాంగుడి గా ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని, నాలాగ ఉన్నత చదువులు చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉండాలనే ఉద్దేశంతో ఈ సత్కారం చేయడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిళ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మిడి వెంకటరావు

వెంటనే ప్రత్తిపాడు కాంగ్రెస్ ఇంచార్జిగా ఉమ్మిడి వెంకట్రావు నియామకం



**ప్రత్తిపాడు, మే 19 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఉమ్మిడి వెంకట్రావు,ఊటాశ్రీను,రామకుర్తి సూర్యనారాయణ,యనుమల రాజా,దొంతంశెట్టి చంద్రశేఖర్,గూనాపు శ్రీనివాస్,యనుమల కిరణ్,ఈపీ రమణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఉమ్మిడి వెంకట్రావు 2019లో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఉమ్మిడి వెంకట్రావును ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమించినట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది.ఈ నియామకాన్ని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,కాంగ్రెస్ కమిటీ కమిటీ అధ్యక్షుడు ఎంఎం పల్లంరాజు,కాకినాడ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు (చిట్టిబాబు) సమక్షంలో ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జి గణేష్ యాదవ్,జాయింట్ సెక్రెటరీ పాలక్ వర్మ,పార్లమెంట్ ఇంచార్జి మల్లెపూడి రాంబాబు,పెద్దాపురం ఇంచార్జి మలకల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీని గ్రామ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్థానిక మీడియాకు తెలిపారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్య

డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో

నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు "అప్పన దొరబాబు "



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా మే 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో ఉచిత విద్య అందించేందుకు సంకల్పించడం జరిగిందని నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు తెలిపారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అప్పన్న దొరబాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 32 మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనిని స్ఫూర్తి గా తీసుకొని రోలుగుంట, కోట వురట్ల మండలాల్లోప్రభుత్వ పాఠశాలల్లో చదివి 549 మార్కులు పైబడి సాధించిన 18 మంది విద్యార్థులకు మొదట విడతగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యార్థులందరికీ నర్సీపట్నం వివేకానంద జూనియర్ కళాశాలలో ఉచిత విద్య అందించేందుకు దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించి సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకొని పేదవారిని ఆదుకోవాలని సంకల్పించడం జరిగిందని దొరబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, పోతల మురళి మారిశెట్టి రాజా తాతబాబు నాయుడు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అఖండ భూమి

బుధవారం 20-05-2026

# “12 ఏళ్లు గడిచినా చుక్క నీరు రాలేదు”

## పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రభుత్వాల నిర్లక్ష్యం : బీసీ మేధావుల సంఘం ఆగ్రహం



**, మహబూబ్ నగర్. మే 19 (అఖండ భూమి న్యూస్):** పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకపోవడం రాష్ట్ర ప్రజలతో జరిగిన పెద్ద మోసమని బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం “నీరు--నిధులు--నియామకాలు” అంటూ పోరాడిన ప్రభుత్వాలే ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని విమర్శించారు. ఆనాడు కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల కోసం లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని, కేవలం 30 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు, 12 సంవత్సరాలు గడిచినా రైతులకు చుక్క నీరు అందించలేకపోయాయని మండిపడ్డారు. ప్రారంభంలో రూ.32 వేల కోట్లతో పూర్తి అవుతుందని ప్రకటించిన ఈ ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.85 వేల కోట్లకు చేరుకోవడం ప్రజలపై భారమైందన్నారు. ఈ ప్రాజెక్టు ఆలస్యం వల్ల రైతులకు నేరుగా అందాల్సిన దాదాపు రూ.2.5 లక్షల కోట్ల ప్రయోజనం కోల్పోయినట్లైందని తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్న 70 మండలాలు, 1,226 గ్రామాల రైతులు ఇప్పటికీ సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా నదిలో 811 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆ నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని విమర్శించారు. “మన కళ్ల ముందే కృష్ణమ్మ ప్రవహిస్తున్నా... పాలమూరు రైతు పొలానికి నీరు చేరని దుస్థితి నెలకొంది” అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పంపుల కొనుగోలుకు రూ.6 వేల కోట్లు కేటాయించినప్పటికీ, పనులు మాత్రం ముందుకు సాగడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి అవసరమైన నిధులు సాధించి, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ, వెంకటప్రసాద్, వాణిశ్రీ తదితరులు పాల్గొని ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశవ్యాప్తంగా నేడు మెడికల్ షాపుల బంద్

## ఆన్‌లైన్ మందుల విక్రయాలపై ఫార్మసిస్టుల యుద్ధం

## ‘ఇలా కొనసాగితే చిన్న మెడికల్ షాపులు మూతపడతాయి’

## అత్యవసర మందులు ముందుగానే కొనుగోలు చేసుకోవాలని ప్రజలకు సూచన




**మే 19 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా నేడు మెడికల్ షాపులు బంద్ కానుండటంతో ఔషధ రంగంలో తీవ్ర కలకలం నెలకొంది. ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు, ఇంటికే మెడిసిన్ డెలివరీ సేవలను నిరసిస్తూ ఫార్మసిస్టుల సంఘాలు, ఔషధ వ్యాపార సంస్థలు సంయుక్తంగా ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా లక్షలాది మెడికల్ షాపులు బంద్‌లో పాల్గొనే అవకాశముందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఫార్మసిస్టుల ఆందోళన ప్రకారం, ఎలాంటి కట్టుదిట్టమైన పర్యవేక్షణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు అమ్మడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వైద్యుల ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా అవసరమైన మందులు కూడా కొన్ని ఆన్‌లైన్ వేదికల్లో సులభంగా అందుబాటులోకి వస్తుండటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇది భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు దారితీయొచ్చని హెచ్చరిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న చిన్న మెడికల్ షాపులు ఆన్‌లైన్ వ్యాపార ప్రభావంతో తీవ్ర నష్టాల్లోకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ డిస్కౌంట్లు, హోమ్ డెలివరీల పేరుతో ఆన్‌లైన్ కంపెనీలు సంప్రదాయ ఫార్మసీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయని ఆరోపిస్తున్నారు. “మందులు సాధారణ వస్తువులు కావు.. ఇవి ప్రజల ప్రాణాలకు సంబంధించినవి. సరైన పర్యవేక్షణ లేకుండా ఆన్‌లైన్ విక్రయాలు పెరిగితే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంది” అని ఫార్మసిస్టుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆన్‌లైన్ మందుల విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ బంద్ ప్రభావం దేశవ్యాప్తంగా కనిపించే అవకాశం ఉంది. పట్టణాలు, నగరాలు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెడికల్ షాపులు మూతపడే పరిస్థితి ఏర్పడింది. అయితే అత్యవసర వైద్య సేవల కోసం కొన్ని దుకాణాలు మాత్రమే పరిమితంగా పనిచేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫార్మసిస్టుల సంఘాలు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశాయి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, నిత్యం మందులు వాడే రోగులు ముందుగానే అవసరమైన మందులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. బంద్ కారణంగా చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఈ బంద్‌పై ఇప్పుడు తీవ్ర చర్చ సాగుతోంది. ఒకవైపు సాంకేతికత పేరుతో ఆన్‌లైన్ సేవలు విస్తరిస్తుండగా.. మరోవైపు సంప్రదాయ ఫార్మసీ రంగం మనుగడ కోసం పోరాటం మొదలుపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కామారెడ్డిలో ఇంటి పన్నుల సర్వే వేగవంతం

## - సరైన పత్రాలు అందించి ప్రజలు సహకరించాలి

## - మున్సిపల్ చైర్పర్సన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలో ఇంటి పన్నుల సర్వే, అంచనా ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన భువన్ సర్వే ప్రకారం పట్టణంలో 5,617 పన్ను అంచనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. 2021-22, 2022-23 సంవత్సరాల్లో భువన్ యాప్ ద్వారా పట్టణంలో రూ.1.04 కోట్ల మేర పన్ను పెంపు జరిగినట్లు వెల్లడించారు. అలాగే ఇంటి నెంబర్లు లేని సుమారు 480 ఇళ్లను వార్డు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఆయా ఇళ్ల యజమానులు అవసరమైన పత్రాలు, అనుమతి ప్రతులు, ఇంటి ఫోటోలు సమర్పించాలని నోటీసుల ద్వారా తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. 2024-25 మరియు 2025-26 సంవత్సరాల్లో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా జరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లలో సుమారు 1,140 ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే తక్కువ పన్ను విధింపులో ఉన్న ఇళ్లను ప్రతి వార్డులో గుర్తించి సరైన పన్ను పరిధిలోకి తీసుకువస్తామని చెప్పారు. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో తక్కువ పన్ను అంచనాలో ఉన్న 3,921 ఇళ్లను గుర్తించి సుమారు రూ.2.80 కోట్ల మేర పన్ను పెంపు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని వార్డు అధికారులకు మెమో జారీ చేసినట్లు తెలిపారు. 2007 గెజిట్ రేట్ల ప్రకారం పట్టణాన్ని జోన్-1, జోన్-2, జోన్-3, జోన్-4లుగా విభజించి, వాటి ఆధారంగా నివాస మరియు వాణిజ్య భవనాలకు పన్నులు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్ అసెస్డ్, అన్ అసెస్డ్ మరియు భువన్ యాప్ సర్వే సందర్భంగా వార్డు అధికారులు ఇళ్లకు వచ్చినప్పుడు ప్రజలు సరైన పత్రాలు, ఇంటి కొలతలు అందించి కామారెడ్డి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కామారెడ్డిలో అవగాహన కార్యక్రమం నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షత వహించగా, ఆర్మీ కోచ్ రాజేష్, పీఈటీలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రం విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. “యువత నైపుణ్యాభివృద్ధి” అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో నైపుణ్యాల ప్రాముఖ్యతపై విస్తృతంగా చర్చించారు. వక్తలు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో అడ్వాన్స్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అధికంగా ఉండనున్న నేపథ్యంలో యువత తమ నైపుణ్యాలను కాలానుగుణంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ ద్వారా యువతకు వివిధ రకాల స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలకు దోహదపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది, నైపుణ్యాభివృద్ధి కన్వీనర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు







**బెల్లంపల్లి మే 19(అఖండ భూమి న్యూస్):** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సిఐటియు కార్యాలయం బెల్లంపల్లి ఆవరణలో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అబ్బోజు రమణ,సిఐటియు జిల్లా కమిటీ నాయకులు చల్లూరి దేవదాస్ పాల్గొని ఫోటోకు పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...మహానేతను స్మరించుకునే రోజు కాదు రాజకీయాలు అసలు అర్థం నీ గుర్తు చేసుకొని రోజు కామ్రేడ్ సుందరయ్య జీవితం ఒక వెలుగు దీపంలా కనిపిస్తుంది భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదల పక్షాన నిలిచిన నాయకుడు 1913 మే 1న నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ఆలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి తల్లి శేషమ్మ చిన్నవయసులోనే సమాజంలోని అసమానతలను గమనించిన ఆయన కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ తన పేరులోని రెడ్డి అని కుల సూచికను తొలగించుకున్నారు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి కామ్రేడ్ అమీర్ హైదర్ ఖాన్ మార్గదర్శకత్వంలో కమ్యూనిస్టు పార్టీలో చేరిన సుందరయ్య దక్షిణ భారతదేశంలో పార్టీ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అబ్బోజు రమణ,అదే విధంగా సిఐటియు జిల్లా కమిటీ నాయకులు చల్లూరి దేవదాస్, అంగన్వాడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భానుమతి,రాజమణి,అనురాధ,పద్మావతి, అదేవిధంగా మునిసిపాలిటీ జిల్లా అధ్యక్షులు ఎస్.కే.యాకూబ్బా శనిగారపు ప్రభాకర్,ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దగం శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో నీటి ఎద్దడిని తీర్చిన అపర భగీరథుడు మహమ్మద్ అలీ షబ్బీర్

## ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

## మున్సిపల్ చైర్ పర్సన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 19. (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం కామారెడ్డి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళినా, వర్షాకాలం మినహా మిగిలిన అన్ని కాలాల్లోనూ,ముఖ్యంగా ఎండాకాలంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడేది.ఆ రోజుల్లో ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపేవారు. అప్పట్లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ,ఈ నీటి సమస్యను శాశ్వతంగా తీర్చడమే ధ్యేయంగా ఒక తపస్సులా పనిచేశారు. అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ని ఒప్పించి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి కామారెడ్డికి గోదావరి జలాలను తెప్పించడానికి ఆయన ఒక పెద్ద యజ్ఞమే చేశారు.దాదాపు 110 కిలోమీటర్ల దూరం నుండి పైపులైన్లు వేయించి,మల్లన్న గుట్ట వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి గ్రామాలకు తాగునీరు అందించారు. తద్వారా దాదాపు పదేళ్ల పాటు కామారెడ్డి ప్రాంతానికి తాగునీటి సమస్య లేకుండా చేశారు. కానీ ప్రజల అవసరాల దృష్ట నీటి కొరత ఏర్పడుతూ వస్తున్నది. అభివృద్ధి లో భాగంగా నూతన పైప్‌లైన్ల ఏర్పాటులో ఎదురైన అటవీ (ఫారెస్ట్), ఆర్‌అండ్‌బి (ఆర్ అండ్ బి) శాఖల అనుమతుల ఆటంకాలను స్వయంగా చొరవ తీసుకుని తొలగించారు. ప్రస్తుతం ఈ పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే,గత ప్రభుత్వ హయాంలో కామారెడ్డి పట్టణానికి వచ్చిన కేవలం 4 ఎంఎల్డి నీటి సరఫరాను,ఏకంగా 19 ఎంఎల్డి కి పెంచే మహా యజ్ఞం విజయవంతం కానుంది. ఈ వేసవికాలం ప్రారంభం కాగానే షబ్బీర్ అలీ ప్రతిరోజూ అధికారులతో సమీక్షలు జరుపుతూ,కామారెడ్డి పట్టణానికి రోజుకు 8 నుండి 10 ఎంఎల్డి నీటిని అందించడానికి ముందస్తు కసరత్తు చేశారు.గత 10 సంవత్సరాలుగా వేసవి వస్తే కామారెడ్డిలోని ప్రతి వార్డులోనూ వాటర్ ట్యాంకర్లు దర్శనమిచ్చేవి.కానీ, షబ్బీర్ అలీ పట్టుదల,నిరంతర కృషి వల్ల నేడు పట్టణంలో ఎక్కడా వాటర్ ట్యాంకర్ల అవసరం లేకుండా,నల్లా ద్వారానే పుష్కలంగా తాగునీరు అందుతోంది.

# రైల్వే ఉద్యోగులకు భారీ ఊరట



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 19 (అఖండ భూమి న్యూస్):** ఇండియన్ రైల్వేస్ కీలక ప్రకటన, ఇకపై.. రైల్వే ఉద్యోగులకు అదిరిపోయే తీపికబురు.లి రైల్వేస్ గుడ్ న్యూస్ అందించింది. పదవీ విరమణ పొందిన తర్వాత పింఛను కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఇకపై ఉండదు.పెన్షన్ పత్రాల మంజూరులో జాప్యానికి చెక్ పెడుతూ రైల్వే శాఖ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కోస్తా రైల్వే పరిధిలో పదవీ విరమణ పొందిన రైల్వే ఉద్యోగులకు పెన్షన్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తూ రైల్వే బోర్డు ఒక శుభవార్తను అందించింది. విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ (ఫ్రాఫీూ) నేరుగా పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను (ఫ్రాూ) జారీ చేసేందుకు అధికారికంగా అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు మే 15, 2026న ఒక ప్రత్యేక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం.. రిటైర్ అయిన ఏ ఉద్యోగికైనా బ్యాంక్ నుంచి పెన్షన్ డబ్బులు అందుకోవడానికి ఈ పీపీవో అత్యంత కీలకమైన పత్రం. ఇది చేతికి రాకపోతే పింఛను చెల్లింపులు ప్రారంభం కావు. తాజా రైల్వే బోర్డు ఉత్తర్వుల ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రైల్వే పెన్షన్ చెల్లింపుల విధానంలో కీలక సవరణలు చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు జైలు శిక్ష

ఇద్దరు రోజులు జైలు.. రూ.3 వేల జరిమానా




**మహబూబ్‌నగర్, మే 19. అఖండ భూమి న్యూస్ :** మద్యం సేవించి ఆటో నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. తనిఖీల సమయంలో మద్యం సేవించి ఆటోను నిర్లక్ష్యంగా నడుపుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన పరీక్షల్లో అతడు మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలడంతో కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్.శశిధర్ ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయస్థానం మంగళవారం నిందితుడికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.3 వేల నగదు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై భవిష్యత్తులో కూడా ప్రత్యేక తనిఖీలు కొనసాగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మహా రాష్ట్ర లో జరుగు మహాసభలకు బయలుదేరిన నాయకుల



**బెల్లంపల్లి మే 19 (అఖండ భూమి న్యూస్):** ఇండియా మైన్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎండబ్ల్యూ ఎఫ్)బొగ్గుగని కార్మికుల జాతీయ మహాసభకు ఒడిశా రాష్ట్రం పూరీకి పట్టణములో 20,21-05-2026 నుండి 2 రోజుల పాటు జరుగు ఈ మహా సభలకు జాతీయ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమరజిత్ గౌరు,ఆల్ ఇండియా బొగ్గుగని కార్మికుల వేజ్ బోర్డు సభ్యులు, కామ్రేడ్ రవీంద్ర కుమార్,కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య,అలాగే వేజ్ బోర్డు సభ్యులందరు పాల్గొని మహాసభలకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)మందమర్రి,బెల్లంపల్లి బ్రాంచ్ నుండి సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ మందమర్రి,వైస్ ప్రెసిడెంట్ భీమనాదుల సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,సహాయ కార్యదర్శి తిరుపతి గౌడ్ మంగళవారం బయలుదేరిన ఏఐటీయూసీ నాయకులు,ఇండియా మైన్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎం డబ్ల్యూ ఎఫ్)జాతీయ మహాసభ ఒడిశా రాష్ట్రంలోని పూరీ నగరంలో జరగనుంది.ఈ మహాసభకు హాజరు కావడానికి బెల్లంపల్లి, మందమర్రి,గోలేటి,శ్రీరాంపూర్,ప్రాంతాల నుండి ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు బయలుదేరారు.ఈ సందర్భంగా బయలుదేరిన నాయకుల్లో తదితరులు పాల్గొన్నారు.జాతీయ మహాసభలో గని కార్మికుల సమస్యలు,కార్మిక హక్కుల పరిరక్షణ,12వ వెజ్ బోర్డు వెంటనే అమలు చేయాలని,సింగరేణి భవిష్యత్తు, ప్రైవేటీకరణ,4లేబర్ కోడ్స్ వ్యతిరేక పోరాటాలు అలాగే కార్మిక సంక్షేమ అంశాలపై చర్చలు జరగనున్నాయని నాయకులు తెలిపారు.కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని వారు పేర్కొన్నారు...

## పంచాయితీ అనుమతి లేకుండా దర్జాగా ఇంటి నిర్మాణం

-సెట్ బ్యాక్ లేకుండానే బేస్మెంట్ వరకు నిర్మాణం..

-పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలం పిప్రి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోవడం లేదు. పిప్రీ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల తర్వాత ప్రధాన రోడ్డు మలుపులతో కూడుకొని ఉంది. ఈ మలుపు పక్కన ఒక వ్యక్తి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పిల్లర్లతో బేస్మెంట్ వరకు నిర్మాణ పనులు చేశాడు. గ్రామపంచాయతీ వారు ప్రధాన రోడ్డు వద్ద మూలమలుపు ఉన్నందున ఆరేడు ఫీట్లు సెట్ బ్యాక్ జరిగి నిర్మించుకుంటే అనుమతిస్తామని చెప్పినట్టు తెలిసింది. అయితే నిర్మాణం చేస్తున్న వ్యక్తి అంగీకరించలేదు. జిపి అనుమతి లేకుండానే దర్జాగా పిల్లర్లు వేసి బేస్ మెంట్ నిర్మించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న విధంగా భవనాన్ని నిర్మిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. 6,7 ఫీట్లు సెట్ బ్యాక్ జరిగి నిర్మాణం చేసుకోవాలి. కానీ సదరు వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది చర్యలు తీసుకోవడంలేదు. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి చొరవ చూపి జీపీ అనుమతి లేకుండా కట్టిన నిర్మాణ పనులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని మహిళ మృతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 19 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నెం.1పై గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైందని రైల్వే ఎస్సై సాదు లింబాద్రి తెలిపారు . రైల్వే పోలీసుల వివరాల ప్రకారం, సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో 25 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓ మహిళ సిమెంట్ బెంచ్‌పై అపస్మారక స్థితిలో కనిపించగా, పరిశీలించగా ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. అనారోగ్య కారణాలతో మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతురాలు పంజాబీ డ్రెస్ ధరించి ఉండగా, బ్లూ కలర్ టాప్‌పై బ్లూ అండ్ వైట్ చెక్స్ డిజైన్ ఉండటం, పైగా బ్లూ కలర్ షర్ట్, రెడ్ కలర్ చున్నీ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. భిక్షాటన చేస్తూ జీవనం సాగించేదిగా అనుమానిస్తున్నామని పేర్కొన్నారు. ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డి మార్చురీ ఫ్రీజర్‌లో భద్రపరిచినట్లు రైల్వే ఎస్సై సాదు లింబాద్రి తెలిపారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు లేదా బంధువులు ఎవరైనా ఉంటే 87126 58614 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

# కామారెడ్డి నీటి సమస్య పరిష్కారానికి షబ్బీర్ అలీ కృషి అభినందనీయం

ముున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో గతంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కీలక పాత్ర పోషించారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇరవై సంవత్సరాల క్రితం కామారెడ్డి ప్రాంతంలో వేసవి కాలంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొనేదని, ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కృషి చేశారని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 110 కిలోమీటర్ల దూరం వరకు పైపులైన్లు వేసి గోదావరి జలాలను కామారెడ్డికి తీసుకువచ్చారని, మల్లన్నగుట్ట వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి గ్రామాలకు తాగునీరు అందించారని తెలిపారు. దీంతో దాదాపు పదేళ్ల పాటు ప్రాంతానికి తాగునీటి సమస్య లేకుండా పోయిందన్నారు. పట్టణ విస్తరణతో నీటి అవసరాలు పెరగడంతో కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుకు ఫారెస్ట్, ఆర్‌అండ్‌బి శాఖల అనుమతుల్లో ఎదురైన ఆటంకాలను కూడా షబ్బీర్ అలీ స్వయంగా చొరవ తీసుకుని పరిష్కరించారని చెప్పారు. ప్రస్తుతం పైప్‌లైన్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గత ప్రభుత్వ హయాంలో ఉన్న 4 మీణ నీటి సరఫరా 19 మీణలకు పెరగనుందని పేర్కొన్నారు. ఈ వేసవి ప్రారంభం నుంచే షబ్బీర్ అలీ ప్రతిరోజూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పట్టణానికి రోజుకు 8 నుంచి 10 మీణ నీటిని అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. గతంలో ప్రతి వేసవిలో వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వచ్చేదని, ప్రస్తుతం పట్టణంలో ట్యాంకర్ల అవసరం లేకుండా నల్లాల ద్వారానే తాగునీరు సరఫరా అవుతోందన్నారు. అమృత్ 2.0 పథకం కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో, షబ్బీర్ అలీ సహకారంతో పట్టణానికి మరో 9 వాటర్ ట్యాంకులు మంజూరయ్యాయని చెప్పారు. ప్రస్తుతం 10 ట్యాంకులు ఉండగా, కొత్తగా రూ.11.89 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ట్యాంకులు పూర్తయితే 19 మీణ నీటి సరఫరాతో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని వెల్లడించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న షబ్బీర్ అలీకి కామారెడ్డి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఉమారాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంతరావు, ఏఈ వినోద్, కౌన్సిలర్లు వాజీద్, జావేద్, అంజాద్, బబ్లు, కాళ్ల గణేష్, కల్లెం సత్యం, అన్వర్, లడ్డు, సిద్ధిక్, యూనస్, చిట్టిబాబు, భూపతిపట్టణ అధ్యక్షులు సందీప్, గాజీ, గంప ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల్లో బంగారం దొంగతనాలకు తెర.. అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

జడ్చర్ల పోలీసుల చాకచక్యం.. 10 తులాల

బంగారం, కియా కారెన్స్ కారు స్వాధీనం





**జడ్చర్ల, మే 19. అఖండ భూమి న్యూస్ :** జడ్చర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న బస్సు దొంగతనాల కేసులను జడ్చర్ల పోలీసులు ఛేదించి, హర్యానా రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర ప్రొఫెషనల్ జేబుదొంగల ముఠాను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు 10 తులాల బంగారం, నేరాలకు ఉపయోగించిన కియా కారెన్స్ కారు స్వాధీనం చేసుకున్నట్లు మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. హర్యానాలోని భివానీ జిల్లాకు చెందిన సందీప్ అనే వ్యక్తి ముఠా నాయకుడిగా వ్యవహరిస్తుండగా, అతడితో పాటు అశోక్, ప్రవీణ్, రాజేష్, సునీల్ కుమార్, సచిన్ కలిసి రాష్ట్రాల మధ్య తిరుగుతూ బస్సుల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. సచిన్ కారు డ్రైవర్‌గా వ్యవహరిస్తూ, ముఠాను తప్పించేందుకు సహకరించేవాడని తెలిపారు. రద్దీగా ఉండే బస్సుల్లో సాధారణ ప్రయాణికుల్లా ఎక్కి, ఒంటరిగా ప్రయాణించే మహిళలు లేదా బంగారం ఉన్న బ్యాగులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేసేవారని పోలీసులు తెలిపారు. ప్రయాణికుల మధ్య కావాలనే హడావిడి సృష్టించి, ఆ సమయంలో షార్ప్‌నర్ కత్తులతో బ్యాగులను కోసి లేదా జిప్ తెరిచి బంగారం అపహరించి, బస్సు కదులుతుండగానే దిగిపోయి కారులో పరారయ్యే పద్ధతిని అనుసరించేవారని వెల్లడించారు. ఈ ముఠా ఈ నెల 7న జడ్చర్ల నేతాజీ చౌరస్తా వద్ద బస్సు ఎక్కిన మహిళ బ్యాగులోని బంగారాన్ని దొంగిలించి కర్నూలు వైపు పారిపోయినట్లు గుర్తించారు. అలాగే మే 18న జడ్చర్ల బస్టాండ్ వద్ద ఆటోలో వచ్చిన ప్రయాణికులను వెంబడించి, ఫ్లైఓవర్ సమీపంలో బ్యాగ్ కట్ చేసి బంగారం దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. ఇదే ముఠా మంగళవారం ఉదయం మళ్లీ దొంగతనాలకు ప్రయత్నించేందుకు జడ్చర్ల బస్టాండ్ సమీపానికి రాగా, వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ కె.మల్లేష్ మరియు సిబ్బంది అనుమానాస్పదంగా గుర్తించారు. పోలీసులు కనిపించగానే నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల వద్ద నుంచి ఎ=16గూదీ6156 నంబర్ గల కియా కారెన్స్ కారు, రెండు బంగారు నెక్లెస్‌లు, ఏడు జతల కమ్మలు, ముక్కుపుడక, మూడు లాకెట్లు, ఆరు బంగారు పట్టీలు, మూడు ఉంగరాలు సహా మొత్తం సుమారు 10 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించి అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న జడ్చర్ల ఇన్స్పెక్టర్ కమలాకర్, ఎస్ఐ కె.మల్లేష్, కానిస్టేబుళ్లు విష్ణుమూర్తి, నరసింహరాజులను జిల్లా ఎస్పీ డి.జానకి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆకు రాజి పల్లి ఆంజనేయ స్వామి

# దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**మాచవరం మే 19 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం ఆకు రాజు పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి విద్యార్థులు తమలపాకులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. జేష్ఠ అధిక మాసంలో వచ్చే మంగళవారం ఎంతో శుభప్రదమైందని . ప్రసన్నాంజనేయ స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు తమ భక్తులు చాటుకున్నారు అలాగే కొత్తపాలెం వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ఆకు పూజ గంధసిందూరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ పూజారి దిట్టకవి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను వడపప్పు పానకం పొంగలి అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# మాచవరంలో మాజీ సీఎం కాసు బ్రహ్మానంద రెడ్డి వర్ధంతి వేడుకలు



**మాచవరం మే 19 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కాసు బ్రహ్మానంద రెడ్డి 32వ వర్ధంతి వేడుకలు మాచవరం మండపాల సెంటర్లో బుధవారం నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ మద్దు ప్రసాద్ మంగళవారం తెలిపారు బస్టాండ్ సెంటర్లోని కాసు బ్రహ్మానందం రెడ్డి విగ్రహం వద్ద ఈ వేడుకలు జరుగుతాయని మండలంలోని అన్ని గ్రామాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కన్వీనర్ మద్దు ప్రసాద్ కోరారు

# పేటలో తాసిల్దార్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**చిలకలూరిపేట మే 19 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పేట మండల తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, యడ్లపాడు ఇన్చార్జ్ తాసిల్దార్ అనురాధ, నాదెండ్ల తాసిల్దార్ కుటుంబరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా తాసిల్దార్ హుస్సేన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా సవరణ, క్రమబద్ధీకరణ ప్రక్రియలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్.ఐ.ఆర్ , డ్రాఫ్ట్ ఓటర్ల పబ్లికేషన్, ఫైనల్ ఓటర్ల పబ్లికేషన్‌తో పాటు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పునర్వ్యవస్థీకరణ అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున మల్లి బాబు, అజాహరుద్దీన్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున విడుదల రవి జనసేన పార్టీ తరఫున కోట సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ తరఫున రాధాకృష్ణ, మరియు భారతీయ జనతా పార్టీ తరఫున శివ నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# పల్నాటి వైభవాన్ని ప్రతిబింబించే విధంగా మ్యూజియం నిర్మాణం చేపడతాం. టిటిడి పాలకమండలి సభ్యులు .జంగా





**మాచవరం మే 19 (అఖండ భూమి న్యూస్):** పల్నాటి వైభవాన్ని ప్రతిబింబించే విధంగా మ్యూజియం నిర్మాణం చేపడతామని తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండల సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. దాచేపల్లి మండలం గ్రామాలపాడు లోని 11వ శతాబ్దంలో నాయకురాలు నాగమ్మ నిర్మించిన చెన్న మల్లికార్జున స్వామి వారి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న మ్యూజియం నిర్మాణ పనులకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పల్నాటి చరిత్రకు తలమాలికగా నిలిచిన నాయకురాలు నాగమ్మ జీవిత చరిత్రను అలాగే పల్నాడు ప్రాంతంలో జరిగినటువంటి ఆనాటి అంశాలపై ఒక మ్యూజియం నిర్మాణం చేపట్టి అందులో పలనాటికు సంబంధించిన చరిత్రను దేశవ్యాప్తంగా తెలిసే విధంగా ఈ నిర్మాణాలు చేపడతామన్నారు ఇందు కొరకు హైదరాబాదు నుంచి పురావస్తు శాఖ అధికారులు అలాగే విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి మరియు పండితులు శ్రీనివాస శర్మ తో కలిసి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ దేవాలయాన్ని ఇటీవలే పున ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు అనంతరం దేవస్థానం అభివృద్ధికి జంగా కృష్ణమూర్తి ఎంత కృషి చేస్తున్నారని పల్నాటి ప్రజలు అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామాలపాడు గ్రామస్తులు పాల్గొన్నారు

# రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన గురజాల ఎమ్మెల్యే. యరపతినేని



**మాచవరం మే 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళవారం ఉండవల్లి ఆయన నివాసంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం లోని చేపట్టవలసిన అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్న పలు నిర్మాణ పనులపై తాజా రాజకీయ పరిణామాలపై నారా లోకేష్ తో చర్చించారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ కు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అభివృద్ధి పనులపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు

అఖండ భూమి

బుధవారం 20-05-2026

# కొత్తగా పెండ్లయినోళ్లు శివుని గుడికి తొందరగా వెళ్లొద్దట..! ఎందుకో తెలుసా..?



శివ పార్వతుల బంధం చాలా ప్రత్యేకమైనది. కొంతమంది శివుడిని ప్రేమకు చిహ్నంగా చూస్తారు. ఆయన దివ్యమైన తపస్సు, సాధనతో సమానంగా పార్వతి ప్రేమను గౌరవించిన తీరు కారణంగా ఇది గుర్తింపు పొందింది. కానీ అదే సమయంలో మరికొంతమంది కొత్తగా పెళ్లైన జంటలు శివుడిని దర్శించకూడదని అంటారు. శివుడు పార్వతిని వివాహం చేసుకున్నా.. ఎక్కువగా తపస్సులో ఉండేవారు. ఆయన జీవితం తరచూ ఏకాంతంలో గడిచేది. అందుకే శివుడిని దర్శించే జంటలు కూడా తనలా ఏకాంతంలో ఉండే పరిస్థితిని ఎదుర్కోవచ్చని భావిస్తున్నారు. ఈ నమ్మకం ప్రకారం పెళ్లైన వెంటనే శివుడిని దర్శించడం వల్ల సంసార జీవితంలో ఒంటరితన భావనలు మొదలవుతాయని చెబుతారు. కొంతమంది కొత్తగా పెళ్లైన దంపతులు హనీమూన్ కు మతపరమైన ప్రదేశాలను ఎంచుకుంటారు. కానీ వాస్తవానికి హనీమూన్ అనేది దంపతులు తమ మధ్య సాన్నిహిత్యం పెంపొందించుకునే ప్రత్యేక సమయం. అలాంటి సమయంలో దేవాలయాల వంటి పవిత్రమైన స్థలాలకు వెళ్లడం అనేది శుభసూచకంగా పరిగణించబడదు. ముఖ్యంగా శివాలయానికి ఈ సమయంలో వెళ్లకూడదన్న నమ్మకం కొన్ని చోట్ల ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే ఆ వాతావరణం శాంతిగా, భక్తి భావంతో ఉండేలా ఉండాలని భావిస్తారు. పురాణాల ప్రకారం శివలింగం పరమశివుని శక్తి స్వరూపంగా భావించబడుతుంది. దాన్ని స్పృశించడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయనే నమ్మకం ఉంది. అయితే కొత్తగా పెళ్లైన వధూవరులు ఈ సమయంలో శివలింగాన్ని తాకకూడదని చెప్పబడుతుంది. శివలింగం స్థానంలో పార్వతీ దేవిని పూజించడం శుభకార్యంగా పరిగణించబడుతుంది. ఇది దంపతుల మధ్య సఖ్యతను పెంచి వారి దాంపత్య జీవితం సుఖంగా సాగేందుకు సహాయపడుతుందని విశ్వసిస్తారు. పెళ్లైన వెంటనే పార్వతి దేవిని పూజించడం శుభప్రదమని అనేక పురాణాలు, గ్రంథాలు సూచిస్తున్నాయి. ఆమె కరుణ, శాంతి, ఐశ్వర్యం, సంతోషం వంటి శక్తుల ప్రతిరూపంగా భావించబడుతుంది. పార్వతీ దేవిని భక్తితో పూజించడం ద్వారా దాంపత్య జీవితం ప్రేమతో పరిపూర్ణంగా మారుతుందనే విశ్వాసం ఉంది. అందువల్ల కొత్తగా పెళ్లైన దంపతులు ఆమెను ఆరాధించడం ద్వారా శుభారంభంతో జీవితం ప్రారంభించవచ్చు. పెళ్లైన కొత్త జంటలు శివుడిని దర్శించకూడదన్న నమ్మకం పూర్వీకుల విశ్వాసాలపై ఆధారపడినదే. శివుడిపై భక్తి భావం నిలుపుకుంటూనే.. జీవితం ప్రారంభంలో పవిత్రతకు ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో పార్వతి దేవిని పూజించడం శుభప్రదంగా భావించబడుతుంది.

# ఇంట్లో ఇలా ఉంటే భార్యాభర్తల మధ్య గొడవలు అవుతాయట.. ఎందుకో తెలుసా..?



వంటగది అనేది కేవలం భోజన తయారీ స్థలం మాత్రమే కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, శాంతి, బంధాలకు కేంద్రబిందువుగా పని చేస్తుంది. వాస్తు నియమాల ప్రకారం వంటగదిని ఉంచితే ఇంట్లో శుభ శక్తులు ప్రవహిస్తాయి. లేకపోతే నెగటివ్ ఎనర్జీ ఏర్పడి సంబంధాల్లో కలహాలు రావచ్చు. ఇంటి శక్తి సరైన మార్గంలో ప్రవహించాలంటే వాస్తు నియమాలు చాలా అవసరం. వంటగది అనేది కేవలం ఆహారం తయారు చేసే చోటు కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, సంబంధాల బలానికి కేంద్రంగా నిలుస్తుంది. వంట చేసే స్థలం, దిశ, ఉపయోగించే వస్తువుల శుభ్రత ఇవన్నీ జీవితంలో శాంతిని కలిగించడంలో సహాయపడతాయి. వాస్తు ప్రకారం వంట చేసే పాన్ సరైన స్థితిలో లేకపోతే లేదా తప్పుడు దిశలో ఉంచితే అది భార్యాభర్తల మధ్య కలహాలకు దారితీస్తుంది. మసి పట్టిన పాన్, విరిగిన పాత్రలు, కాలిపోయిన గిన్నెలు వంటగదిలో ఉండకూడదు. ఇవి ఆరోగ్యంపైనే కాకుండా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. వంటగదిలో వాడని పాత పాన్ లేదా విరిగిన పాత్రలు ఉండటం మంచిది కాదు. ఈ పాత్రలు ప్రతికూల శక్తిని ఆకర్షిస్తాయి. దాంతో కుటుంబంలో అపార్థాలు, నమ్మక లోపాలు ఏర్పడతాయి. అటువంటి వస్తువులు వంటగదిలో ఉంటే వెంటనే తీసివేయాలి. తాజా, శుభ్రంగా ఉండే పాత్రలే వాడాలి. వంట చేసే స్థలం శుభ్రంగా ఉండకపోతే కుటుంబ సంబంధాల్లో కలతలు వస్తాయి. నూనె, మసి పట్టిన పాత్రలు ప్రతికూల భావాలను కలిగిస్తాయి. వంటగది చక్కగా, శుభ్రంగా ఉంటే అక్కడ నుంచి సానుకూల శక్తి వెలువడుతుంది. ఇది ఇంట్లో ఆనందకరమైన వాతావరణాన్ని తీసుకువస్తుంది. ఆహారం తయారు చేసేటప్పుడు మనసు ప్రశాంతంగా ఉండాలి. వంట చేసే సమయంలో మన భావనలు ఆహారంలో కలుస్తాయి. మనసు కోపంగా ఉంటే.. ఆ ఆహారం తినే వాళ్లపై దుష్ప్రభావం చూపుతుంది. ప్రేమగా, శాంతిగా వంట చేస్తే ఆ ఆహారం కుటుంబానికి ఆనందాన్ని ఇస్తుంది. వాస్తు ప్రకారం వోక్ లేదా పెనాన్ని తప్పుడు దిశలో ఉంచడం, మురికిగా వాడడం లేదా కోపంతో వాడటం సంసార జీవితం మీద ప్రభావం చూపుతుంది. ఇది భార్యాభర్తల మధ్య వాదనలు, ఉద్రిక్తత తీసుకురాగలదు. కానీ వాస్తు నియమాల ప్రకారం వాడితే అదే వోక్ ఆనందానికి మార్గం అవుతుంది. ఇలా చిన్న చిన్న వాస్తు మార్గదర్శకాలను పాటించడం వల్ల కుటుంబంలో శాంతిని తీసుకురాగలదు.

# కీళ్ళు,ఎముకల వైద్య సేవలలు అందించడంలో డాక్టర్ షేక్ ముబీన దిట్ట



**యర్రగొండపాలెం మే 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో కీళ్ళు,ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ షేక్ ముబీన వైద్య సేవలు అందించడంలో దిట్టనని ప్రజలు ఆమెను ప్రశంసిస్తున్నారు.యర్రగొండపాలెం మండలంలోని దత్తమైన నల్లమల్ల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజన గూడెనికి చెందిన అంజి నాయక్ (45) వ్యవసాయ పనులు చేసుకునే క్రమంలో పెద్ద బండరాయి అదుపుతప్పి అతని కాళ్ళ మీద పడటంతో చిటికెలు నుజ్జు నుజ్జు అయి 80% కట్ అవడంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వచ్చారు.కీళ్ళు,ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ షేక్ ముబీన కు జరిగిన విషయం చెప్పడంతో ఆమె వెంటనే తెగిన చిటికెలు కు నీడిల్స్ సహాయంతో వైద్య నైపుణ్యాన్ని ప్రదర్శించి చాకచక్యంగా వైద్యం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిటికెన వేలు తెగిన రెండు గంట వ్యవధిలో చికిత్స చేయడం జరిగిందని చెప్పారు. ఇదే వైద్యం ప్రైవేటు వైద్యశాల్లో అయితే రూ. వేలల్లో అయ్యేదని, ప్రభుత్వ ఆసుపత్రిలో పైసా ఖర్చు కాలేదన్నారు. ఈ వైద్యశాలకు ఎక్కువగా విరిగిన ఎముకలు, పుట్టుకతో ఎముకల వ్యాధులతో బాధపడే వారు వస్తుంటారని అన్నారు. అందరికీ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బలిజలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 19 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతంలో జరిగిన ఎన్నికల్లో మీూా గా కానీ వీూ గా కానీ మీూజ కానీ బలిజలకు అవకాశం ఇవ్వలేదని అయినా కూటమి ప్రభుత్వానికి బలిజలు అంతా సపోర్ట్ చేశారని దీన్ని దృష్టిలో ఉంచుకొని వచ్చే ఎలక్షన్లో బలిజలకు అత్యధిక సీట్లు కావాలని ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కాపునాడు ఆత్మీయ సమావేశానికి ఎస్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ హిందూపురం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్ ఆర్ మహేష్ కుమార్ పట్టణ అధ్యక్షులు బలిజ విశ్వనాథ్ వీరు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాల జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని రాయలసీమకు ప్రత్యేకంగా బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనంతపురం మరియు పుట్టపర్తిలో బలిజ భవన్ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలం మరియు రెండు కోట్ల నిధులు విడుదల చేయాలని, బీసీలుగా ఉన్న బలిజలను ఓసి లో చేర్చారని, మళ్లీ బలిజలను బీసీలు చేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో బలిజల అభివృద్ధి కోసం కాపునాడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపునాడు పెనుగొండ నియోజకవర్గం అధ్యక్షులు చందూరు నరేంద్ర మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు గోపీనాథ్ మండల అధ్యక్షులు కాపు రామాంజనేయులు, జయన్న, విద్యాసాగర్, గడ్డం చిన్న రాయల్,విద్యాసాగర్ హిందూపురం బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ 10 వస్తువులు ఇతరులకు అస్సలు ఇవ్వకండి.. ఇస్తే ఏమౌతుందో తెలుసా..?

మన జీవితంలో కొన్ని వస్తువులు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఇవి శక్తిని, అదృష్టాన్ని సూచిస్తాయి. అలాంటి వస్తువులను వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శక్తి మన నుండి పోతుందని నమ్మకం ఉంది. ఇది సంప్రదాయం మాత్రమే కాదు.. అనుభవంతో కూడిన జీవన జ్ఞానం. ఇప్పుడు అలాంటి 10 ముఖ్యమైన వస్తువుల గురించి తెలుసుకుందాం.

సింధూరం

సింధూరం ఒక వివాహిత స్త్రీకి గుర్తు. ఇది ఆమె సంసారానికి రక్షణగా భావించబడుతుంది. సింధూరాన్ని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆమె వైవాహిక జీవితంలో కలహాలు లేదా దురదృష్టం వచ్చేందుకు అవకాశం ఉందని నమ్మకం ఉంది.

**మిగిలిపోయిన ఆహారం**

తినకుండా మిగిలిన ఆహారాన్ని వేరొకరికి ఇవ్వడం అనాగరికంగా భావించబడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలతో పాటు ప్రతికూల శక్తులు ఇంట్లోకి రావడానికి కారణమవుతుందని చెప్పబడుతుంది.

**చీపుర్లు, శుభ్రత వస్తువులు**

చీపురును లక్ష్మిని సూచించే వస్తువుగా పరిగణిస్తారు. దానిని వేరొకరికి ఇవ్వడం డబ్బు నష్టానికి దారి తీస్తుంది. అలాగే ఇంట్లో శాంతి తగ్గిపోవచ్చు.

**చిరిగిన బట్టలు**

వాడిన, పాడైపోయిన బట్టలను ఇతరులకు ఇవ్వడం మంచిది కాదు. ముఖ్యంగా లోదుస్తులు, నైట్ డ్రెస్ వంటివి పూర్తిగా వ్యక్తిగతమైనవి. ఇవి ఇవ్వడం వల్ల మన శక్తి బదిలీ అవుతుందని నమ్మకం ఉంది.

**వాచ్, కర్చీఫ్**

వాచ్ సమయాన్ని తెలియజేస్తుంది. దాన్ని వేరే వాళ్లకు ఇస్తే మన జీవిత గమనంలో మార్పులు వస్తాయని నమ్ముతారు. కర్చీఫ్ మనలోని బాధలు, సంతోషాలను సూచిస్తుంది. వీటిని ఇతరులకు ఇవ్వడం వల్ల బంధాలు బలహీనపడే అవకాశం ఉందని భావిస్తారు.

**బూట్లు, చెప్పులు, కాలి మెట్టలు**

బూట్లు, చెప్పులు అపవిత్రంగా భావిస్తారు. ఇవి పంచడం శుభకరం కాదు. అలాగే కాలి మెట్టలు స్త్రీకి గృహస్త జీవితం గుర్తు. ఇవి పంచడం చెడ్డ ఫలితాలకు దారి తీయవచ్చు.

**గాజులుజి**

గాజులు కూడా ఒక వివాహిత జీవితంలో శక్తికి సంకేతం. విరిగిన గాజులను వేరొకరికి ఇవ్వడం వల్ల దాంపత్య సంబంధాలలో విభేదాలు రావచ్చు.

**నవజాత శిశువు బట్టలు**

పుట్టిన బిడ్డ బట్టలు చాలా పవిత్రంగా భావిస్తారు. ఇవి సున్నితమైన శక్తిని కలిగి ఉంటాయి. వీటిని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.



**వివాహ దుస్తులు**

పెళ్లి వేళ ధరించే దుస్తులు జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ఇవి శుభ శక్తిని కలిగి ఉంటాయని నమ్మకం. ఇవి పంచడం వల్ల ఆ శక్తి ఇతరులకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

**మంగళసూత్రం**

మంగళసూత్రం ఒక మహిళకు వివాహ బంధాన్ని సూచించే పవిత్ర చిహ్నం. ఇది ఆమె జీవితంలో భద్రత, శాంతి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ మంగళసూత్రాన్ని ఇతరులకు ఇవ్వడం అశుభంగా పరిగణించబడుతుంది. ఇది దాంపత్య జీవితంలో కలతలు తెచ్చే అవకాశం ఉంది. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం వల్ల మన జీవితంలో శాంతి, ఆనందం నిలుస్తాయి.

# ఈ మూడు తప్పులను వదిలితేనే మనిషికి మోక్షం దొరుకుతుందట..!



శ్రీమద్ భగవద్గీతను కేవలం మత గ్రంథంగా కాదు.. మన జీవన విధానాన్ని మార్గనిర్దేశం చేసే అమూల్య గ్రంథంగా కూడా పరిగణిస్తారు. ఇందులో శ్రీకృష్ణుడు ఇచ్చిన బోధనలు ఈనాటి జీవితానికి కూడా అత్యంత ప్రాముఖ్యంగా వర్తిస్తాయి. గీతలో ఆయన మూడు ముఖ్యమైన దోషాలను పేర్కొన్నారు. ఇవి మన ఆత్మబలాన్ని తగ్గించి.. మనల్ని నరక మార్గంలోకి నడిపించే ప్రమాదం ఉందని చెప్పారు. భగవద్గీతలో కామం, కోపం, దురాశ అనే మూడు దోషాలు మనిషిని దిగజార్చే ద్వారాలుగా పేర్కొనబడ్డాయి. వీటి గురించి భగవద్గీత శ్లోకం (అధ్యాయం 16, శ్లోకం 21) ఇలా చెబుతుంది

**త్రివిధం నరకస్యేదం ద్వారం**

**నాశనమాత్మనః**

కామః క్రోధస్త లోభస్తస్మాదేతత్రయం త్యజేత్

అంటే ఈ మూడు దోషాలు (కామం, కోపం, దురాశ) నరకానికి తెరవబడే ద్వారాలే. కాబట్టి వీటిని వెంటనే వదిలేయాలి.

**కామం**

కామం అంటే సాధారణ కోరికలు ఎక్కువై, వాటిని ఎలాగైనా తీర్చుకోవాలనే బలమైన ఆలోచన కలగడం. ఈ కోరిక నెరవేరకపోతే మనసు లోతుల్లో అసంతృప్తి పెరుగుతుంది. ఆ అసంతృప్తి నుంచి మనిషి ఆత్మవిశ్వాసం కోల్పోతాడు. ఎప్పటికీ తీరని కోరికలు మనిషిని స్వార్థంతో నడిపిస్తాయి. స్వార్థం వల్ల ఇతరులకు హాని చేసే దిశగా అడుగులు వేస్తాడు. ఈ విధంగా కామం ఆత్మను కలుషితం చేస్తుంది.

**కోపం**

కోపం అనేది అంతరంగాన్ని కాల్చే అగ్ని. ఇది మొదట మనలోనే నాశనాన్ని ప్రారంభిస్తుంది. కోపంలో ఉన్న మనిషి సరైన నిర్ణయం తీసుకోలేడు. అతనికి నిజం, తప్పు మధ్య తేడా స్పష్టంగా కనిపించదు. కోపం వల్ల మన మాటల్లో కఠినత్వం, ద్వేషం పెరుగుతుంది. ఇది మన ఆధ్యాత్మిక జీవనంలో క్షీణతకు కారణమవుతుంది.

**దురాశజి**

దురాశతో ఉండే వ్యక్తికి ధనం ఎంత ఉన్నా సరిపోదు. అతనికి ఎప్పటికీ తృప్తి ఉండదు. ఇతరుల కంటే ధనం ఎక్కువగా కావాలని కోరుకుంటాడు. కొన్ని సందర్భాల్లో ధనం కోసం ధార్మిక పరిమితుల్ని దాటి పోతాడు. ఇది నెమ్మదిగా అతన్ని తప్పుడు మార్గాల్లోకి నడిపిస్తుంది. దురాశ వల్ల అతను పాపానికి లోనవుతాడు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పింది ఏంటంటే.. ఈ మూడు దోషాలను పూర్తిగా వదిలినపుడు మాత్రమే మనిషి మోక్షానికి చేరుకోగలడు. కామం, కోపం, దురాశను నియంత్రించడమే ఆత్మరక్షణకు మొదటి అడుగు. వీటిని నియంత్రించడం ద్వారా శాంతిని, లోతైన ఆనందాన్ని పొందవచ్చు. మన జీవితంలో భగవద్గీత బోధనలు పాటించడమే మన ఆత్మ అభివృద్ధికి సహాయపడుతుంది. ఈ మూడు దోషాల్ని పూర్తిగా వదిలి, ఆత్మ నియంత్రణతో జీవించాలంటే చక్కటి ఆలోచనలు, మంచి చర్యలు అవసరం. మనం ఈ మార్గంలో నడిచినప్పుడు జీవితం మంచి దిశలో నడుస్తుంది.

# దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నారా.. ఈ మొక్కలతో చెక్ పెట్టవచ్చు అని తెలుసా..

ఏ సీజన్‌లో నైనా దోమల బెడద తప్పని సరి. ఈ దోమలు డెంగ్యూతో సహా ఇతర వ్యాధులను త్వరగా వ్యాపింపజేస్తాయి. దీంతో ఈ దోమల నుంచి రక్షించుకోవడానికి ఇంటి కిటికీలకు మేస్ లు వేసుకుంటారు. ఇంట్లో సాయత్రం అయితే చాలు గుడ్ నైట్ వంటి వాటిని ఉపయోగిస్తారు. అయితే దోమలు ఇంట్లో అడుగు పెట్టకుండా కొన్ని రకాల మొక్కలు పెంచుకోవచ్చు అని తెలుసా.. మీ ఇంటి చుట్టూ ఈ మొక్కలను నాటడం ద్వారా సహజంగా దోమలను వదిలించుకోవచ్చు. వర్షాకాలంలోనే కాదు..ప్రతి సీజన్‌లోనూ దోమల బెడద ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల అయితే చాలు దోమలు ఇళ్లలోకి ప్రవేశిస్తాయి. అవికుడితే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులబారిన పడాల్సి ఉంటుంది. ఇంట్లోకి వచ్చే ఈ దోమలను నియంత్రించడానికి కొంతమంది కాయిల్స్ , స్ప్రేలను కూడా ఉపయోగిస్తారు. అయితే ఈ రసాయనాలతో నిండిన ఉత్పత్తులు మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కనుక ఇంట్లో కొన్ని రకాల మొక్కలను పెంచుకోవడం వలన దోమల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది . ఆ మొక్కలు ఏమిటో తెలుసుకుందాం..

**దోమలను వదిలించుకోవడానికి ఇంట్లో ఏ మొక్కలు పెంచాలంటే**

తులసి మొక్క: మీ ఇంటి చుట్టూ తులసి మొక్కలను పెంచుకోవడం వలన దోమల బెడద నుండి బయటపడవచ్చు. తులసి మొక్కకు ఆధ్యాత్మిక పరంగా ప్రాముఖ్యత కలిగినా దీనిలో అనేక ఔషధ గుణాలున్నాయి. తులసి మొక్క ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అంతే కాదు తులసి మొక్క స్వచ్ఛమైన గాలిని కూడా ఇస్తుంది. దోమల ప్రమాదాల నుంచి కూడా మనల్ని రక్షిస్తాయి.

**ఇంట్లో ఎరుపురంగు పువ్వుల మొక్కలు పెంచడానికి వాస్తు నియమాలున్నాయి**



బంతి పువ్వుల మొక్కలు: బంతి పువ్వుల మొక్కలు , పువ్వులు చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని ఇంట్లో పెంచుకోవడం వలన ఇంటి అందాన్ని పెంచడమే కాకుండా, దోమల బెడదను కూడా నియంత్రిస్తుంది. అవును దోమలు బంతి పువ్వుల వాసనను ఇష్టపడవు . టికి దూరంగా ఉండాలని కోరుకుంటాయి. అందువల్ల ఈ మొక్కలను మీ ఇంటి దగ్గర పెంచుకోవడం వల్ల దోమలను సులభంగా వదిలించుకోవచ్చు. రోజ్మేరీ మొక్క: రోజ్మేరీ మొక్కలను సహజ దోమల నివారిణిగా పరిగణిస్తారు. దోమలు వీటి ఘాటు వాసనను ఇష్టపడవు. కనుక ఈ మొక్కలను ఇంటి చుట్టూ పెంచుకోవడం వలన మీరు దోమల బెడద నుండి సులభంగా బయటపడవచ్చు. నిమ్మ గడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మ గడ్డి కూడా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అవును, దోమలకు ఈ మొక్క వాసన నచ్చదు. దాని వాసన దోమలను చికాకుపెడుతుంది. కనుక ఈ మొక్కను మీ ఇంటి ముందు లేదా మీ బాల్కనీలో పెంచుకుంటే మీరు దోమల ముప్పును తగ్గించవచ్చు. పుదీనా మొక్క: పుదీనా ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అదేవిధంగా ఈ పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమల బెడద నుంచి కూడా బయటపడవచ్చు. ఈ మొక్క సువాసన దోమలు, కీటకాలు , సాలెపురుగులను దూరంగా ఉంచుతుంది. మీకు కావాలంటే ఇంట్లో పుదీనా నూనెను కూడా స్ప్రే చేసుకోవచ్చు. లావెండర్ మొక్క: లావెండర్ ముఖ్యమైన నూనె మానసిక ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు. అదేవిధంగా లావెండర్ మొక్క సువాసన కూడా దోమలను తరిమికొట్టడంలో సహాయపడుతుంది. మీ ఇంటి ప్రాంగణంలో, బాల్కనీలో లేదా కిటికీ దగ్గర లావెండర్ మొక్కను ఉంచడం ద్వారా దోమలు మీ ఇంట్లోకి రాకుండా నిరోధించవచ్చు.

# శంఖవరం పూర్వ విఆర్వోపై స్పెషల్ డిప్యూటి కలెక్టర్ విచారణ



**శంఖవరం మే 19 (అఖండభూమిన్యూస్):** మండల కేంద్రం శంఖవరం గ్రామ పూర్వ గ్రామ రెవెన్యూ అధికారి (విఆర్వో)గా (ప్రస్తుతం కొంతంగి వీఆర్వో) పనిచేసిన తిరుమలనీడి సీతారామ్ పై వచ్చిన ఫిర్యాదుల మేరకు కోనేరు రంగారావు కమిటి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జి రత్నకుమారి మంగళవారం విచారణ చేపట్టారు. పిర్యాదు దారులైన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, గ్రామస్తులు పర్వత రామకృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ, బొర్రా వెంకట సత్యనారాయణ గత నెల ఏప్రిల్ 20న స్థానిక తహశీల్దార్ తాతారావు, పెద్దాపురం ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కాకినాడ జిల్లా లకు విఆర్వో సీతారామ్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని రెండు రెవెన్యూ చట్టాలను దుర్వినియోగం చేసినట్లు పిర్యాదు చేసారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణాధికారిగా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రత్నకుమారిని నియమించారు. దీనితో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రత్నకుమారి మొదటి విడత గత నెల ఏప్రిల్ 24న విచారణ చేపట్టగా, రెండవ విడత మంగళవారం పిర్యాదు దారులను, విఆర్వో సీతారామ్ ను విడివిడిగా విచారణ చేసారు. మంగళవారం ఉదయం జరిగిన విచారణలో పిర్యాదు దారులు పేర్కొన్న విఆర్వో సీతారామ్ తన విధులను అతిక్రమించి ఒక బిసి వర్గానికి చెందిన అసైన్మెంట్ లబ్ధిదారురాలుకు చెందిన భూమిని ఆక్రమించుకుని, రెండంతస్తుల ఆర్సీసి స్లాబ్ భవనం నిర్మించుకున్నారని, దీనికి సీతారామ్ విఆర్వోగా పనిచేస్తుండగానే అతనే తన తల్లిగారు పేరుపై వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటిఎస్) పథకాన్ని కూడా వర్తింపజేసుకున్నట్లు ఫిర్యాదు చేసారు. దీనిపై తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తాతారావును అసైన్మెంట్ పట్టా లబ్ధిదారుల రికార్డును, ఓటిఎస్ సర్వే రిపోర్టును అందించాలని అడిగారు. అనంతరం రత్నకుమారి క్షేత్రస్థాయిలో తహశీల్దార్ తాతారావు, విఆర్వో వీరలక్ష్మి, సచివాలయం సర్వేయర్ సోమరాజు లతో కలిసి పర్యటించి, విఆర్వో సీతారామ్ పై వచ్చిన ఆరోపణలను పరిశీలించి, విఆర్వో సీతారామ్ నిర్మించుకున్న ఆర్సీసి స్లాబ్ భవనాన్ని, అది అసైన్మెంట్ భూమి అవునా... కాదా... అనేది పరిశీలించారు. అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి పేర్కొన్నారు.

# మారిన అలవాట్లు, జీవన శైలితో పొంచి ఉన్న ముప్పు.. రానున్న 25 ఏళ్లలో 44 కోట్ల మంది ఈ వ్యాధిన పడే ఛాన్స్



చెడు జీవనశైలి కారణంగా.. దేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. దీనిని ఇప్పుడు ఆపకపోతే రానున్న రెండు దశాబ్దాలలో దేశ పౌరులలో మూడింట ఒక వంతు మంది ఈ వ్యాధికి బలైపోవచ్చు. ఇది కేవలం ఒక వ్యాధి మాత్రమే కాదు.. అనేక వ్యాధులకు తల్లి కూడా. నిపుణులు ఈ వ్యాధిని సునామీ లాంటిదని అభివర్ణించారు. ఈ వ్యాధిని ఇప్పుడే నియంత్రించకపోతే.. భవిష్యత్తులో దేశ ఆరోగ్య నిర్మాణం, ఆర్థిక ఉత్పాదకత తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. మారిన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. పిల్లలు కూడా దీనికి బలైపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా అనేక ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ వ్యాధి సునామీగా మారి రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశాన్ని తాకవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న 35 శాతం కంటే ఎక్కువ మంది ఈ వ్యాధికి బలైపోయే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఏమిటి? ఇది ఎందుకు అంత వేగంగా వ్యాపిస్తోంది? ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ఏం చేయాలి? నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. ఈ వ్యాధి అనేక ఇతర వ్యాధులకు మూలకారణంగా చెప్పబడింది. ఈ వ్యాధి టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, కొవ్వు కాలేయం, హార్మోన్ల రుగ్మతలు, పిల్లలను కనలేకపోవడం, కొన్ని క్యాన్సర్లు వంటి వ్యాధుల పెరుగుదలకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. ఈ వ్యాధి దేశంలో ఒక సంక్షోభంగా మారుతోంది. ఈ వ్యాధికి ప్రధాన కారణం చెడు జీవనశైలి, మారిన దినచర్య, ఆహారపు అలవాట్లు. ఈ వ్యాధి పిల్లలను కూడా ప్రభావితం చేస్తుంది.

అఖండ భూమి

బుధవారం 20-05-2026

## ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్.. భారత్ దగ్గర ఈ తిరుగులేని ఈ ఆయుధం ఉందా?





భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. టర్కీ, ఇతర దేశాల ఆయుధాలపై ఆధారపడటం ద్వారా పాకిస్తాన్ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే భారతదేశం వారి డ్రోన్లన్నింటినీ ధ్వంసం చేసింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ ఏదో మీకు తెలుసా? భారతదేశానికి అంత నమ్మదగిన ఆయుధం ఉందా? భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్ %హీు%9 రీపర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.

**ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 9 రీపర్ డ్రోన్:**

9 రీపర్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్‌గా పరిగణిస్తారు. దీనిని అమెరికా నిర్మించింది. శత్రువును పర్యవేక్షించడానికి, గూఢచర్యం చేయడానికి, దాడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ డ్రోన్ చాలా ఎక్కువసేపు, చాలా ఎత్తులో ఎగురుతుంది. అదనంగా ఇది రహస్యంగా, ఖచ్చితత్వంతో శత్రు స్థానాలపై దాడి చేయగలదు. అమెరికాకు చెందిన %హీు%-9 రీపర్ డ్రోన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్‌గా పరిగణిస్తారు. 9 రీపర్‌ను అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. ఈ డ్రోన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దాని శక్తి, పరిధి. 9 రీపర్ దాదాపు 1900 కి.మీ. విమాన పరిధిని కలిగి ఉంటుంది. 50,000 అడుగుల ఎత్తులో ఎగురుతుంది. దీని వేగం గంటకు దాదాపు 482 కిలోమీటర్లు. ఈ డ్రోన్ ఒకేసారి 1800 కిలోల ఇంధనంతో ఎగురుతుంది. అలాగే 1700 కిలోల ఆయుధాలను కూడా మోసుకెళ్లగలదు.

**దీనిని ఎలా నియంత్రిస్తారు?**

9 రీపర్‌ను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు నేలపై కూర్చుని వీడియో గేమ్ లాగా నియంత్రిస్తారు. దీని పొడవు 36.1 అడుగులు. రెక్కల వెడల్పు 65.7 అడుగులు, ఎత్తు 12.6 అడుగులు. దీని బరువు దాదాపు 2223 కిలోగ్రాములు. దీనికి 7 కఠినమైన పాయింట్లు ఉన్నాయి. ఇది 4 114 హెల్‌ఫైర్ క్షిపణులతో సాయుధమైంది. ఇవి ఖచ్చితమైన గాలి నుండి భూమికి దాడులను నిర్వహిస్తాయి. దీనితో పాటు, ఇది రెండు 12 పావ్‌వే లేజర్ గైడెడ్ బాంబులతో కూడా అమర్చబడి ఉంటుంది. ఈ ఆయుధాలు దానిని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

**భారత్ వద్ద ఈ డ్రోన్ ఉందా?**

అయితే ఈ డ్రోన్ భారత్ వద్ద ఉందా? ముమ్ముందు అవును అనే చెప్పొచ్చు. ఎందుకంటే 9 రీపర్ డ్రోన్ కోసం భారతదేశం అమెరికా మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.34,500 కోట్లు. డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తు కోసం భారతదేశంలో ఒక ప్రత్యేక సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంటే ఇది భారత్ వద్ద కూడా ఉండనుంది.

## తత్కాల్ టిక్కెట్లు బుక్ కావడానికి సులభమైన మార్గాలేంటో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తాయి. పండుగల సమయంలో రైలులో ప్రయాణికుల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. మీరు ధృవీకరించబడిన టికెట్ పొందడానికి చాలా కష్టపడాల్సి రావచ్చు. కన్ఫర్మ్ టికెట్ పొందడానికి మీకు తత్కాల్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. కానీ తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం కూడా అంత సులభం కాదు. కానీ చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు ఇతరులకన్నా చాలా వేగంగా తత్కాల్ టిక్కెట్లను (తత్కాల్ రైలు టికెట్ నిర్ధారించండి) బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు చాలా సులభంగా కన్ఫర్మ్ టికెట్ పొందుతారు.

**మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయండి**

రైలులో తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకునే ముందు మీరు మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయాలి. తత్కాల్ బుకింగ్‌లో, మీకు సరైన సమయం 1-2 నిమిషాలు దొరకదు. అటువంటి పరిస్థితిలో ఈ సమయంలో మీ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుంటే కష్టం అవుతుంది.

**లాగిన్ అవ్వడానికి సరైన సమయం ఏది?**

తత్కాల్ బుకింగ్ చేయడానికి మీరు సరైన సమయంలో లాగిన్ అవ్వాలి. %గాజ% కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే స్లీపర్ కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. బుకింగ్ ప్రారంభానికి 2-3 నిమిషాల ముందు మీరు లాగిన్ అవ్వాలి.

**మాస్టర్ జాబితాను సిద్ధం చేయండి**

తన కస్టమర్లకు మాస్టర్ లిస్ట్ అనే ప్రత్యేక ఫీచర్‌ను అందిస్తుంది. దీనిలో వారు బుకింగ్ చేసే ముందు ప్రయాణీకుల అన్ని వివరాలను పూరించవచ్చు. ఇది బుకింగ్ సమయంలో మీ సమయాన్ని చాలా ఆదా చేస్తుంది.

**చెల్లింపును ఉపయోగించండి**

తక్షణ బుకింగ్ సమయంలో మీరు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌కు బదులుగా ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. ఇది మీ సమయాన్ని ఆదా చేస్తుంది.



**టికెట్స్ పొందే అవకాశం:**

మీరు రెండు నగరాల మధ్య ప్రయాణించవలసి వస్తే ఈ స్టేషన్ల మధ్య రైళ్లలో దూర ప్రయాణ రైళ్ల కంటే టిక్కెట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని గుర్తించుకోండి. బుకింగ్ సమయానికి ముందు తత్కాల్ టిక్కెట్లు పొందడానికి ఎక్కువ అవకాశం ఉన్న రైళ్లను మీరు ఎంచుకోవాలి.

## ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

**మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:**

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

**పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:**

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

**కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ**

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

**అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:**

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీూ% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:**

జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

## ఏసీ కంప్రెసర్ ఎందుకు పేలుతుంది..? ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. లేకుంటే బ్లాస్టింగే!

ఈ రోజుల్లో వేడి ఎక్కువయ్యే కొద్దీ ఏసీ వాడకం అంతగా పెరుగుతోంది. దీనితో ఎయిర్ కండిషనర్లకు సంబంధించిన సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏసీ కంప్రెసర్ పేలుడు కారణంగా కూడా చాలా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.

**ఏసీ విషయంలో జాగ్రత్తలు అవసరం:**

ఎయిర్ కండిషనర్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కొంచెం అజాగ్రత్తగా ఉన్నా %గాజ% బ్లాస్ట్ అయ్యే ప్రమాదం ఉంది. నిజానికి, ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువును సరిగ్గా నిర్వహించకపోతే అది పనిచేయకపోవడం సర్వసాధారణం. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెద్ద సమస్యగా మారవచ్చు. ప్రాణాలు పోయే సంఘటనలు కూడా జరగవచ్చుంటున్నారు.

**కంప్రెసర్ ఎందుకు పేలుతుంది?**

ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ పేలడం అనేది ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి కారణమయ్యే తీవ్రమైన సంఘటన. ఇది సాధారణంగా కొన్ని తప్పులు, అజాగ్రత్త కారణంగా జరుగుతుంది. దీనిని నివారించడానికి సరైన సంరక్షణ, నిర్వహణ చాలా ముఖ్యమని ఏసీ టెక్నీషియన్స్ చెబుతున్నారు. కంప్రెసర్ పగిలిపోవడానికి ఇవి కొన్ని కారణాలు కావచ్చు.

**వేడెక్కడం:** కంప్రెసర్ బ్లాస్ట్ కావడానికి అధిక ఉష్ణోగ్రత ఒక ప్రధాన కారణం కావచ్చు. కంప్రెసర్ నిరంతరం అధిక ఉష్ణోగ్రత వద్ద నడుస్తుంటే, అగ్ని ప్రమాదం లేదా పేలుడు సంభవించే అవకాశాలు పెరుగుతాయి.

**నిర్వహణలో నిర్లక్ష్యం:** ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయకపోవడం మరియు నిర్వహించడం వల్ల కంప్రెసర్‌లో దుమ్ము, ధూళి మరియు ఇతర శిథిలాలు పేరుకుపోతాయి, ఇది కంప్రెసర్‌పై ఒత్తిడిని పెంచుతుంది మరియు అది విఫలమయ్యేలా చేస్తుంది.

**గ్యాస్ లీకేజ్:** కంప్రెసర్‌లో రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజ్ కావడం వల్ల కూడా పేలుడు సంభవించవచ్చు. లీకేజీ ఉంటే గ్యాస్ పీడనం అసాధారణంగా మారవచ్చు. ఇది కంప్రెసర్‌కు నష్టం కలిగించవచ్చు.

**వోల్టేజ్ హెచ్చుతగ్గులు:** తరచుగా వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ పనితీరును ప్రభావితం చేస్తాయి. దానిని దెబ్బతీస్తాయి. ఇది చివరికి పేలుడుకు దారితీయవచ్చు.

**కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం:** కంప్రెసర్ కోసం కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం వల్ల కూడా ఓవర్ హీటింగ్, బ్లాస్ట్ సంభవించవచ్చు.

**కంప్రెసర్ బ్లాస్ట్‌ను నివారించడానికి మార్గాలు:**

**క్రమం తప్పకుండా సర్వీస్, నిర్వహణ:** మీ క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. ఇది కంప్రెసర్ శుభ్రపరచడం మంచిది. ప్రతి 6 నెలలకు లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఒక ప్రొఫెషనల్ చేత సర్వీస్ చేయించుకోండి.

**సరైన వోల్టేజ్ ఉండేలా చూసుకోండి:** వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ దెబ్బతినకుండా నిరోధించడానికి వోల్టేజ్ స్టెబిలైజర్‌ను ఉపయోగించండి.

**వోల్టేజ్ చెకింగ్:** వోల్టేజ్‌ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోండి.

**గ్యాస్ లీకేజీని తనిఖీ చేయండి:** రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజీని



ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోండి. ఏదైనా లీకేజీ సంభవిస్తే, వెంటనే దాన్ని మరమ్మతు చేయండి. సర్టిఫైడ్ టెక్నీషియన్ నుండి మాత్రమే గ్యాస్ రీఫిల్లింగ్ చేయించుకోండి.

**ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ శుభ్రం చేయడం:** ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. ఇది కంప్రెసర్‌పై అదనపు ఒత్తిడిని కలిగించదు. ఇది సరిగ్గా పనిచేస్తుంది

**సరైన వెంటిలేషన్:** కంప్రెసర్, కండెన్సర్ యూనిట్ వేడెక్కకుండా నిరోధించడానికి చుట్టూ సరైన వెంటిలేషన్ ఉందని నిర్ధారించుకోండి. కంప్రెసర్‌ను ప్రత్యక్ష సూర్యకాంతిలో లేదా చాలా వేడిగా ఉండే ప్రదేశంలో ఉంచవద్దు.

**కూలింగ్ ఫ్యాన్‌ను తనిఖీ చేయడం:** కూలింగ్ ఫ్యాన్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది సరిగ్గా పనిచేస్తుందో లేదో నిర్ధారించుకోండి. కూలింగ్ ఫ్యాన్‌లో ఏదైనా సమస్య ఉంటే, వెంటనే దాన్ని రిపేర్ చేయండి.

## మీరు అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటున్నారా? కేవలం రూ.2తోనే చూడొచ్చు!



మీరు కూడా ముఖేష్ అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటే ఇప్పుడు మీ కోరిక నెరవేర్చుకోవచ్చు. అది కూడా కేవలం 2 రూపాయలలోనే. ఇప్పుడు మీరు ముఖేష్ అంబానీ పూర్వీకుల ఇంటిని సందర్శించవచ్చు. గుజరాత్‌లోని చోర్వాడ్‌లో ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్. ఒకప్పుడు ముఖేష్ అంబానీ, అతని కుటుంబం పూర్వీకుల నివాసం. ఇప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ తమ బాల్యాన్ని గడిపిన ప్రదేశం ఇదే. దాదాపు 100 సంవత్సరాల నాటి ఈ ఇంటి ధర దాదాపు 100 కోట్ల రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

**పూర్వీకుల ఇల్లు గుజరాత్‌లో ఉంది:** గతంలో అంబానీ కుటుంబ వ్యక్తిగత నివాసంగా ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్ ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఈ రెండంతస్తుల భవనం గుజరాతీ శైలిని ప్రతిబింబిస్తుంది. ఇంటిలోని ప్రతి మూల అంబానీ కుటుంబం విజయాల కథను చెబుతుంది. దీనికి చెక్కతో చెక్కబడిన కిటికీలు, ప్రాంగణం, అందమైన తోట ఉన్నాయి. ఈ ఇల్లు ధీరూభాయ్ అంబానీ తండ్రి హీరాచంద్ గోర్ధన్‌భాయ్ అంబానీకి చెందినది. అలాగే ఇక్కడి నుండే అంబానీ కుటుంబం తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. 2011 సంవత్సరంలో ఈ ఇంటిని పబ్లిక్ మ్యూజియంగా మార్చారు. ఇక్కడ ధీరూభాయ్ అంబానీ ఛాయాచిత్రాలు, ఆయన జ్ఞాపకాలు, అవార్డులు భద్రపరచబడ్డాయి. అమితాబ్ టియోటియా డిజైన్స్ సహాయంతో ఈ ఇంటిని పునరుద్ధరించారు. సౌర లైట్లు, టేకు కలప, పాత ఫర్నిచర్‌ను కూడా ఇందులో చూడవచ్చు. మీరు కూడా ఈ చారిత్రాత్మక ఇంటిని చూడాలనుకుంటే మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అక్కడికి వెళ్ళవచ్చు. టికెట్ ధర కేవలం రూ. 2 మాత్రమే. ఇక్కడ మీరు అంబానీ కుటుంబం స్ఫూర్తిదాయకమైన కథను కూడా తెలుసుకోవచ్చు. వారి జీవితానికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

## జియో అద్భుతమైన ప్లాన్.. 300% డేటాతో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ ఉచితం




రిలయన్స్ జియో అనేక ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు కూడా సేవలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణ సమయంలో ప్రీమియం సేవలు, కనెక్టివిటీని కోరుకునే వినియోగదారులకు కంపెనీ రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ సరైనది. దాని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు ప్రతి బిల్లింగ్ సైకిల్ కు 300% హై-స్పీడ్ డేటా అందిస్తోంది. వినియోగదారులు ఈ డేటా పరిమితిని మించిపోతే, అదనపు డేటాకు కి రూ.10 రుసుము వర్తిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ 500%వరకు డేటా రోల్‌ఓవర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. తద్వారా వినియోగదారులు వచ్చే నెలలో మిగిలిన డేటాను ఉపయోగించుకోవచ్చు.

**సేవలకు సబ్‌స్క్రిప్షన్**

ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులు రోజుకు 100 %ూమీూ%లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఎంపికను పొందుతారు. తద్వారా వారు ఎటువంటి అదనపు రుసుము లేకుండా తమ ప్రియమైనవారితో కనెక్ట్ అయి ఉండవచ్చు. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో నెట్‌ఫ్లిక్స్ (మొబైల్), అమెజాన్ ప్రైమ్ లైట్ (రెండు సంవత్సరాల పాటు) సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. తద్వారా వినియోగదారులు చాలా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో జియోటీవీ జియో సినిమా, జియోక్లౌడ్ వంటి సేవలకు యాక్సెస్ కూడా చేర్చబడింది. తద్వారా వినియోగదారులు లైవ్ టీవీ, సినిమాలు, క్లౌడ్ స్టోరేజ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

**విదేశాలకు వెళ్ళేటప్పుడు మీకు చాలా ప్రయోజనాలు లభిస్తాయి:**

అంతర్జాతీయంగా ప్రయాణించే వినియోగదారుల కోసం ఈ ప్లాన్‌లో 5% హై-స్పీడ్ డేటా, 500 నిమిషాల కాలింగ్ ఉన్నాయి. వినియోగదారులు 1%డేటా, 300 నిమిషాల కాలింగ్ పొందుతారు. విదేశాలకు ప్రయాణించేటప్పుడు కూడా కనెక్ట్ అయి ఉండాలనుకునే ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. జియో రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ 5% నెట్‌వర్క్‌లలో అపరిమిత డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. స్ట్రీమింగ్, గేమింగ్, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది.

## మీ ఫోన్‌లో 1930 నంబర్‌ను సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?




నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కొన్నిసార్లు ఒకరి బ్యాంకు ఖాతా నుండి డబ్బు మాయమవుతుంది. అలాగే మరికొన్నిసార్లు లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతారు. అలాంటి సమయాల్లో చాలా మందికి వెంటనే ఏమి చేయాలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో కూడా తెలియదు. ఈ సమస్య నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం 1930 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభించింది. ప్రజల సౌలభ్యం కోసం ఈ నంబర్ 24 గంటలూ, వారంలో 7 రోజులూ చురుకుగా ఉంటుంది. ఈ నంబర్ ద్వారా మీపై ఆర్థిక మోసం కేసును ఎలా నమోదు చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**1930 సంఖ్య ఏమిటి?**

1930 అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించింది. ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసం గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చు. ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారు.

**1930 నంబర్‌కు ఎప్పుడు డయల్ చేయాలి?**

మీ బ్యాంక్ ఖాతా నుండి అకస్మాత్తుగా డబ్బు తీసివేసినప్పుడు, మీకు తెలియనప్పుడు మీరు ఈ నంబర్‌కు డయల్ చేయాలి. నకిలీ %ూ్యూ% లేదా కాల్ ద్వారా మోసం జరగవచ్చు. ఎవరో వీడియో కాల్ చేసి మిమ్మల్ని బెదిరించి డబ్బులు అడిగి ఉండవచ్చు. ఏదైనా వెబ్‌సైట్ లేదా లింక్ ద్వారా మోసం జరుగుతుంది. మీరు సైబర్ మోసానికి గురయ్యారని మీకు అనిపించిన వెంటనే వెంటనే 1930 కు కాల్ చేయండి.

**ఏ సమాచారం ఇవ్వాలి?**

కాల్ చేసిన తర్వాత మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జరిగిన మోసం వంటి మీ ప్రాథమిక వివరాలను అందించాలి. దీనితో పాటు, పోర్టల్‌లో మీ కేసును ఆన్‌లైన్‌లో నివేదించాలని కూడా కేంద్రం సలహా ఇస్తోంది. మీరు ఈ పోర్టల్‌లో కూడా మీ ఫిర్యాదును సులభంగా నమోదు చేయవచ్చు.

## ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్.. దేశంలో అత్యధిక అమ్మకాలు!



భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో 80 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది.

# 23 సార్లు చెంప దెబ్బలు కొట్టా!



మెగాస్టార్ చిరంజీవి - రాధికాలది ప్రత్యేకమైన జోడీ. ఇద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. వ్యక్తిగతంగానూ మంచి స్నేహితులు. తాజాగా రాధిక కెరీర్ ప్రారంభంలో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర సంఘటనను గుర్తు చేసు కున్నారు. -న్యాయం కావాలి- సినిమా షూటింగ్ సమయంలో ఓ సన్నివేశం కోసం రాధిక చిరంజీవిని ఏకంగా 23 సార్లు చెంపదెబ్బలు కొట్టాల్సి వచ్చిందన్నారు. ఆ సన్నివేశం వివరాల్లోకి వెళ్తే కథా పరంగా రాధిక పాత్ర చిరంజీవిని కొట్టాల్సి ఉంటుంది. అయితే ఆ సీన్ పర్ఫెక్ట్‌గా రావాలని దర్శకుడు పదే పదే రీటేక్‌లు తీసుకున్నారట. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్ దాంతో రాధిక దాదాపు 23 సార్లు చిరంజీవి చెంపపై కొట్టారు. ఆ దెబ్బల ధాటికి మెగాస్టార్ చెంపలు ఎర్రబడిపో యాయట. అనంతరం షూటింగ్ విరామ సమయంలో చిరంజీవి దగ్గరకు వెళ్లి రాధిక క్షమాపణలు కూడా కోరారని తెలిపారు. వృత్తి పట్ల చిరంజీవికి ఉన్న అంకితభావం అప్పట్లోనే అందరినీ ఆశ్చర్యపరిచేదని కొనియాడారు. చిరంజీవి ఎంతటి అగ్ర నటులైనా? తోటి నటీనటులతో ఎంతో సరదాగా ఉంటారని వెల్లడించారు. షూటింగ్ సమయంలో జరిగిన ఇలాంటి కష్టమైన అనుభవాలను కూడా చిరంజీవి ఎంతో హుందాగా స్వీకరించే వారన్నారు. 23 సార్లు కొట్టినా కోపం తెచ్చుకోలేదు. సీన్ బాగా రావాలని ప్రోత్సహించారని రాధిక చెప్పుకొచ్చారు. ఈ ఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు ఇద్దరి మధ్య స్నేహం మరింత బలపడింది తప్ప ఏనాడూ తగ్గలేదన్నారు. నటనలోనే కాదు. వంట గదిలో కూడా చిరంజీవి అద్భుతాలు చేస్తారని రాధిక మరో ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. చిరంజీవి దోశెలు వేయడంలో నిజంగానే మాస్టర్ అని ప్రశంసించారు. షూటింగ్ విరామాల్లో లేదా సెలబ్రిటీ గెట్-టుగెదర్‌లలో చిరంజీవి స్వయంగా దోశెలు వేసి అందరికీ వడ్డిస్తారన్నారు. ఆయన వేసే దోశెల రుచి మరెక్కడా దొరకదని సంతోషంగా వ్యక్తం చేసారు. మెగాస్టార్ కు వంట చేయడం అంటే ఆసక్తే. ముఖ్యంగా ఆయన స్వయంగా కనిపెట్టిన -చిరంజీవి దోశె-కు ఇండస్ట్రీలో చాలా మంది అభిమానులు ఉన్నారు. అప్పుడప్పుడు చిరంజీవి తనకు బాగా కావాల్సిన స్నేహితులకు స్పెషల్ దోశెను తినిపిస్తుంటారు. ఒక నటుడిగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న చిరంజీవి ఆప్యాయతతో తోటి నటులను కూడా మెప్పించడం మెగాస్టార్ గొప్పత నానికి నిదర్శనం. వెండితెరపై చూసే గ్లామర్ వెనుక నటీనటులు పడే కష్టం వారు పంచుకునే అనుబంధాలు ఎంతో విలువైనవి. ప్రస్తుతం చిరంజీవి హీరోగా బాబి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అలాగే -విశ్వంభర- షూటింగ్ కూడా పూర్తి చేసారు. కానీ రిలీజ్ తేదీ మాత్రం ఇంకా ప్రకటించలేదు.

# హీరోల డూప్స్, ఫేస్ స్వాప్.. జేడీ చక్రవర్తి ఉద్దేశం ఏంటి?



**ఆ విషయాలు దర్శకులకు, నిర్మాతలకు, మొత్తం ఇండస్ట్రీకి తెలియవా అనే ప్రశ్నను కూడా ఆయన లేవనెత్తారు.**

టాలీవుడ్ లో టెక్నాలజీ వినియోగం, హీరోల పనితీరుపై నటుడు, దర్శకుడు జేడీ చక్రవర్తి లేటెస్ట్ గా చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సినిమా షూటింగ్స్ లో డూపులు, ఫేస్ స్వాప్ లు, వీఎఫ్ఎక్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో జరుగుతున్న వాస్తవాలు స్పష్టంగా చెప్పినట్లుగా కొంతమంది నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జేడీ చక్రవర్తి, కొంతమంది హీరోలు షూటింగ్ కు పూర్తి స్థాయిలో హాజరుకాకపోయినా, క్లోజ్ అప్ షాట్లు, డూపులు, ఫేస్ స్వాప్ టెక్నాలజీ సహాయంతో సినిమాలను పూర్తి చేస్తున్నారని అన్నారు. ఆ విషయాలు దర్శకులకు, నిర్మాతలకు, మొత్తం ఇండస్ట్రీకి తెలియవా అనే ప్రశ్నను కూడా ఆయన లేవనెత్తారు. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్ అయితే ఇలాంటి పరిస్థితుల్లో కూడా వాళ్లతో ఎందుకు సినిమాలు చేస్తున్నారు అంటే, ఒకటే కారణం.. అది సదరు హీరోకు ఉన్న మార్కెట్ అని స్పష్టం చేశారు. 'ఒక హీరోకి మార్కెట్ ఉంటే నిర్మాతలు డబ్బు పెట్టడానికి వెనుకాడరు. వాళ్లకు లాభం వస్తుందనే నమ్మకం ఉంటుంది. కాబట్టి షూటింగ్ ఎలా జరిగింది ఎవరు ఎంత పనిచేశారు? అనే విషయాల కంటే చివరికి సినిమా ఎంత కలెక్షన్లు తెచ్చింది అనేది ముఖ్యం' అని జేడీ చక్రవర్తి తెలిపారు. ప్రేక్షకుల దృష్టిలో కూడా ఆ విషయాలు పెద్దగా ప్రభావం చూపవని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఆడియన్స్ చాలా సింపుల్. వారికి సినిమా కంటెంట్ నచ్చితే చూస్తారు, లేదంటే వదిలేస్తారు. ఎవరు డూప్ వేశారు, ఎక్కడ ఫేస్ స్వాప్ చేశారు, గెడ్డం దగ్గర వీఎఫ్ఎక్స్ వాడారు అనే విషయాలు వాళ్లు పెద్దగా పట్టించుకోరు' అని చెప్పారు. ఇప్పటికే కొన్ని సినిమాల ప్రమోషన్స్ లో నిర్మాతలు, దర్శకులు పలు విషయాలు చెబుతుంటారని అన్నారు. సినిమాకి ఆరు నెలలు వీఎఫ్ఎక్స్ పని చేశామని, ఇంత ఖర్చు పెట్టామని చెప్పడం సాధారణంగా మారిందని ఆయన గుర్తుచేశారు. అంటే టెక్నాలజీ వినియోగం గురించి వాళ్లే ఓపెన్ గా చెబుతున్నారని, అందులో దాచి పెట్టే అంశం ఏమీ లేదని తెలిపారు. ప్రస్తుతం జేడీ చక్రవర్తి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన కామెంట్స్ కు మద్దతు ఇస్తున్నారు. ఇండస్ట్రీలో జరుగుతున్న వాస్తవాలు ధైర్యంగా చెప్పారని మరికొందరు అంటుంటే, ఇంకొందరు మాత్రం హీరోలపై ఆ విధంగా కామెంట్స్ చేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా జేడీ చక్రవర్తి కామెంట్స్ సినిమా ప్రొడక్షన్ లో మార్పులు, టెక్నాలజీపై ఆధారపడుతున్న విధానాలు, అలాగే ప్రేక్షకుల టేస్ట్.. మరోసారి చర్చకు దారితీశాయి. ఏదేమైనా కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటే ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారనే విషయాన్ని జేడీ చక్రవర్తి మరోసారి స్పష్టం చేసినట్లు అర్థమవుతోంది.



# ముహూర్తం రెడీ.. విజయ్ 'జన నాయగన్' రిలీజ్ డేట్!

**ఇక ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మారుతారని మధ్యలో రూమర్స్ వచ్చినా, అవేవీ నిజం కాదని తేలిపోయింది.**

తమిళ స్టార్ హీరో విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'జన నాయగన్' విడుదలకు ముహూర్తం కుదిరింది. సెన్సార్ చిక్కులు దాటుకుని, రివైజింగ్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మే 8న ఈ సినిమా థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమైంది. రాజకీయ సమీకరణాల మధ్య కాస్త ఆలస్యమైనా, ఎట్టకేలకు లైన్ క్లియర్ అవ్వడంతో తలపతి అభిమానులు సంబరాలు మొదలుపెట్టారు. మే 4 ఎన్నికల ఫలితాల తర్వాత వచ్చే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి. ఆ విశేషాలు చూద్దాం.. ఎట్టకేలకు వీడిన సెన్సార్ చిక్కులు: గత నాలుగు నెలలుగా 'జన నాయగన్' సినిమా విడుదల కోసం తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయ కారణాలు, సెన్సార్ అభ్యంతరాల వల్ల వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీకి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. రివైజింగ్ కమిటీ సూచించిన కట్స్ మరియు మ్యూట్స్‌కు దర్శక నిర్మాతలు అంగీకరించడంతో, సెన్సార్ సర్టిఫికెట్ ఇవాళో రేపో చేతికి అందనుంది. దీంతో మే 8న గ్రాండ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఫలితం ఏదైనా ఫ్యాన్స్ జోష్ తగ్గదు: మే 4న తమిళనాడు ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఒకవేళ విజయ్ పెట్టిన టీవీకే పార్టీ మంచి ఫలితాలు సాధిస్తే, 'జన నాయగన్' విజయోత్సవం రెట్టింపు అవుతుంది. ఫలితాలు ఎలా ఉన్నా, వెండితెరపై తమ అభిమాన హీరోని చూడటానికి ఫ్యాన్స్ సిద్ధంగా ఉన్నారు. అయితే సమయం తక్కువగా ఉండటంతో భారీ ఈవెంట్లు చేసే అవకాశం లేకపోయినా, థియేటర్ల దగ్గర మాత్రం కోలాహలం ఖాయంగా కనిపిస్తోంది. బ్యానర్ మార్పు లేనట్టే: ఇక ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మారుతారని మధ్యలో రూమర్స్ వచ్చినా, అవేవీ నిజం కాదని తేలిపోయింది. ఒకవేళ మే 8న విడుదల కుదరకపోతే మే చివరి వారంలో కానీ, లేదా జూన్ 4న కానీ రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఎందుకంటే జూన్ 4న రావాల్సిన 'టాక్సిక్' మూవీ వాయిదా పడటంతో ఆ డేట్ ఖాళీగా ఉంది. ఏదేమైనా మే 8నే ఫిక్స్ అని చెన్నై వర్గాల సమాచారం. మన దగ్గర మేజిక్ చేస్తుందా?: తమిళంలో ఈ సినిమాపై విపరీతమైన క్రేజ్ ఉన్నప్పటికీ, తెలుగులో మాత్రం కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఇది బాలకృష్ణ హిట్ సినిమా 'భగవంత్ కేసరి'కి రీమేక్ అని ప్రచారం జరుగుతోంది. ఆల్రెడీ మనవాళ్లు చూసిన కథ కావడం వల్ల తెలుగు ఆడియన్స్ ఏ మేరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో ఉన్నారు. భారీ ఓటీటీ డీల్స్ చేజారడం, కొన్ని సీన్లు లీక్ అవ్వడం వంటి సమస్యలు ఎదురైనా.. విజయ్ క్రేజ్ ముందు అవేవీ నిలబడవని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో, మే 8న బాక్సాఫీస్ వద్ద 'జన నాయగన్' సునామీ మొదలవ్వబోతోంది. మరి ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా విజయ్‌కు ఎలాంటి సక్సెస్ అందిస్తుందో వేచి చూడాలి!

# కావాల్సినంత టాలెంట్.. మరి పోలిశెట్టి ఎందుకిలా?



టాలీవుడ్ లో కంటెంట్ బేస్డ్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోల్లో నవీన్ పోలిశెట్టి ఒకరు. తనదైన కామెడీ, టైమింగ్, నేచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకుంటూ వరుస విజయాలు అందుకుంటున్నా.. ఆయన కెరీర్ కు సంబంధించి 'ఇంత టాలెంట్, స్టామినా ఉన్నప్పటికీ ఎందుకు సినిమాల మధ్య ఇంత గ్యాప్ తీసుకుంటున్నారు?' అనే ఒక ప్రశ్న మాత్రం తరచూ వినిపిస్తోంది. నిజానికి బీటెక్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నవీన్, యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ తో ఉద్యోగాన్ని వదిలి ముంబైకి వెళ్లడం కెరీర్ లో టర్నింగ్ పాయింట్ అయ్యింది. థియేటర్, స్టాండప్ కామెడీ ద్వారా తన టాలెంట్ పెంచుకుని చిన్న పాత్రలతో సినీ జర్నీ ప్రారంభించారు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, 1: నేనొక్కడినే సినిమాల్లో కనిపించిన ఆయనకు అసలైన బ్రేక్ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయతో వచ్చింది. ఆ చిత్రంలో హీరోగా నటించి విమర్శకుల ప్రశంసలతో పాటు మంచి కమర్షియల్ విజయాన్ని అందుకున్నారు. తర్వాత బాలీవుడ్ లో చిచ్చోరే సినిమాలో నటించి అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక జాతి రత్నాలు సినిమా ఆయన కెరీర్ ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ కామెడీ ఎంటర్టైనర్ భారీ హిట్ సాధించి నవీన్ ను స్టార్ హీరోల జాబితాలో నిలబెట్టింది. అనంతరం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. రీసెంట్ గా అనగనగా ఒక రాజు చిత్రం రూ.100 కోట్ల క్లబ్ లో చేరడంతో.. వరుసగా నాలుగు విజయాలతో నవీన్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఇప్పుడు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నెక్స్ట్ సినిమా చేయనున్నారు. అంతా బాగానే ఉన్నా.. నవీన్ కెరీర్ లో ఒక విషయం ఏమిటంటే.. సినిమాల మధ్య గ్యాప్. సాధారణంగా మిడ్ రేంజ్ బడ్జెట్ సినిమాలు చేసే ఆయన, ఏడాదికి కనీసం రెండు సినిమాలు చేయగల స్టామినీ ఉన్నప్పటికీ, ప్రతి ప్రాజెక్ట్ మధ్య ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. దీంతో ఎప్పటికప్పుడు చర్చ జరుగుతూనే ఉంటుంది. దీనికి ప్రధాన కారణం నవీన్ తీసుకునే కథల ఎంపిక అని తెలుస్తోంది. త్వరగా సినిమాలు పూర్తి చేయడం కంటే, కంటెంట్ ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తారు. స్క్రిప్ట్ కు ఎక్కువ సమయం కేటాయించడం, ప్రతి సీన్ పై దృష్టి పెట్టడం వల్ల ఆలస్యమవుతుంది. ఆయన చేసే సినిమాలు వినూత్న కథలతో ఉండటంతో ప్రీప్రొడక్షన్ కు ఎక్కువ సమయం పడుతోంది. హడావుడిగా సినిమాలు చేయడం కంటే క్వాలిటీపై దృష్టి పెడుతున్నారు. మొత్తానికి పోలిశెట్టి కెరీర్ లో గ్యాప్ ఉన్నా... ప్రతి సినిమా ప్రత్యేకంగా ఉండాలని చూసే ఆయన స్ట్రాటజీనే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కానీ తక్కువ గ్యాప్ తో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ మాత్రం కోరుకుంటూనే ఉంటారు. మరి పోలిశెట్టి.. ఫ్యూచర్ లో ఏం చేస్తారో వేచి చూడాలి.



# బ్లాక్ శారీలో సన్నని నడుము.. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్





గ్లామర్ వరల్డ్ లో ఎంతోమంది అప్సరసల నడుమ పోటీని తట్టుకోవడం అంత చిన్న విషయం కాదు. ఇక వారిలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జ్యోతి పూర్వాజ్, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ ట్రాన్స్‌పరెంట్ శారీలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే, ట్రెడిషనల్ వేర్‌లో కూడా గ్లామర్‌ను ఎలా ఎలివేట్ చేయాలో ఆమెకు బాగా తెలుసనిపిస్తోంది. అతిగా చేయకుండా, కేవలం తన చూపులతోనే కుర్రకారును ఆకట్టుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోల్లో జ్యోతి తన నేచురల్ బ్యూటీని చాలా చక్కగా ప్రజెంట్ చేసింది. విరబోసిన జుట్టు, సింపుల్ మేకప్, మెడపై ఉన్న చిన్న టాటూ ఆమె లుక్‌కు ఒక మోడ్రన్ టచ్ ఇచ్చాయి. ముఖ్యంగా కెమెరా వైపు చూస్తూ ఆమె ఇస్తున్న స్మైల్ ఫోటోలకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నేటి జనరేషన్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను ఫాలో అవుతూనే, శారీ కట్టులో ఉండే ఆ హుందాతనాన్ని ఎక్కడా తగ్గకుండా చూసుకుంది. డీసెంట్ అప్పీల్‌తోనే గ్లామర్ డోస్ పెంచవచ్చని ఈ క్లిక్స్‌తో నిరూపించింది. జ్యోతి పూర్వాజ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె ప్రయాణం చాలా బలన్స్ గా సాగుతోంది. బుల్లితెరపై నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన నటనతో ఆడియన్స్‌ను అలరిస్తోంది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలు చేయడానికే ఆమె ప్రాధాన్యత ఇస్తోంది. ఇండస్ట్రీలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, తనకంటూ ఒక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడంలో ఆమె సక్సెస్ అయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జ్యోతికి మిలియన్ల కొద్దీ ఫాలోయింగ్ ఉంది. ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో కూడా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. నటిగానే కాకుండా ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఆమె ఎదుగుతోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆమె తీసుకుంటున్న జాగ్రత్తలు ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన లుక్స్‌తో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్‌ను థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా యువతలో ఆమెకు ఉన్న క్రేజ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. మరి అమ్మడు ఈ గ్లామర్ తో ఎలాంటి ఆఫర్లు అందుకుంటుందో చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559